

ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

## స్టేట్ విజన్

STATE VISION

శుక్రవారం 21-08-2026 పేజీలు : 16


## పాముకాటుతో....

### వాచ్‌మన్ మృతి

బౌరంపేట్, ఆగస్టు 20 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ జోన్ పరిధిలోని బౌరంపేట్‌లో పాముకాటుతో ఓ వాచ్‌మన్ మృతి చెందిన విషాద ఘటన చోటుచేసుకుంది. దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం మధ్యాహ్నం ఈ ఘటన జరిగినట్లు సమాచారం. బౌరంపేట్‌లోని ఓ భవన నిర్మాణ ప్రాంతంలో వాచ్‌మన్‌గా పనిచేస్తున్న గోపి (45) మధ్యాహ్నం సమయంలో అక్కడే సెల్‌ఫోన్ చూస్తూ ఉన్నాడు. అదే సమయంలో అటుగా వచ్చిన తాచుపాము గోపిని కాటువేసినట్లు సమాచారం.

4 పేజీలో...

# కాంగ్రెస్ హయంలోనే గ్రామాల అభివృద్ధి



5 పేజీలో...

**--ఇప్పటిదాకా అభివృద్ధిపై మాత్రమే దృష్టి సారించా**

**--సోషల్ మీడియాలో పిచ్చి ప్రేలాపనలపట్ల భరతం పడతాం**

**--ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి హెచ్చరిక**

**--పోచారంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు**

ఇబ్రహీంపట్నం, ఆగస్టు 20 (విజన్ ఆంధ్ర ) : అభివృద్ధిలో నెంబర్ వన్ గా ఇబ్రహీంపట్నం నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి స్పష్టం చేశారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యంగా ఇప్పటివరకు దృష్టి సారించానని, ఇకమీదట పిచ్చి ప్రేలాపనలు చేస్తున్న వారి భరతం పడతామని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి హెచ్చరించారు. ఇబ్రహీంపట్నం మండలం పోచారం గ్రామంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో

## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

మందమర్రి, ఆగస్టు 20 (విజన్ ఆంధ్ర) : జాతీయ రహదారి 363 క్యాతన్ పల్లి భరత్ నగర్ సమీపంలో బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో కాసిపేట మండలం ధర్మరావుపేట గ్రామానికి చెందిన నూకల సంతోష్ కుమార్ (22) మృతి చెందినట్లు రామకృష్ణాపూర్ పట్టణ ఎస్సై జాడి శ్రీధర్ తెలిపారు. శ్రీరాంపూర్ నుంచి క్యాతన్ పల్లి వైపు ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న సంతోష్ కుమార్ వాహనాన్ని వ్యతిరేక మార్గంలో, అతివేగంగా వస్తున్న బొలెరో ట్రాలీ ఢీకొనడంతో ప్రమాదం చోటుచేసుకుంది. తీవ్ర గాయాలైన సంతోష్ ను జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ గురువారం ఉదయం మృతి చెందినట్లుగా వైద్యులు నిర్ధారించారు.



మృతుడి తల్లి నూకల సుజాత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## జల్సా లకు అలవాటు పడి.. దొంగతనం

ముధోల్: 20ఆగస్టు: విజన్ ఆంధ్ర : దొంగతనం కేసులో ఒకరిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ముధోల్ సీఐ రవీందర్ నాయక్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలో ని నాలసబ్ గల్లీకి చెందిన జైపాల్ సులభంగా డబ్బులను సంపాదించాలని దొంగతనాలు చేయాలని నిర్ణయించుకున్నాడు. ఈనెల 18న మధ్యాహ్నం శ్రీశీగారే శంకర్ ఇంట్లో ప్రవేశించి బీరువా ను పగలగొట్టి ఒక జత కమ్మలు (2.26 గ్రాముల బంగారం), రూ .1000 డబ్బులను చోరీ చేశాడు. గురువారం జైపాల్ ను పోలీసులు అరెస్టు చేసి దొంగతనానికి ఉపయోగించిన కట్టింగ్ ప్లేయర్, టెస్టర్ ను స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ .. గ్రామస్తులు ఇంటి ముందర, దుకాణాల యజమానుల సీసీ కెమెరా ల ను ముందస్తు జాగ్రత్తగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై బిట్ల పెర్సిస్, పోలీస్ సిబ్బంది ఉన్నారు

## ఒకరి రక్తదానం.. మరొకరికి ప్రాణదానం

**- రక్తదానంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలి: జూలూరు రమేష్ బాబు**

**-రక్తదాన శిబిరంలో 55 మంది రక్తదానం**

కల్వకుర్తి (విజన్ ఆంధ్ర), ఆగస్టు 20 : ఒకరి రక్తదానం మరొకరికి ప్రాణదానం అవుతుందని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సెక్రటరీ సర్వీసెస్ జూలూరు రమేష్ బాబు అన్నారు. గురువారం వాసవి క్లబ్ కల్వకుర్తి, వనిత క్లబ్ కల్వకుర్తి ఆధ్వర్యంలో పట్టణంలోని వాసవి భవన్‌లో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు.



15 పేజీలో...

## హుస్నాబాద్ పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఈనెల 23న ఉచిత వైద్య శిబిరం

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఆగష్టు 20 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో జై వాసవి,జై జై వాసవి పట్టణ ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 23 వతేది ఆదివారం ఉదయం పది గంటల నుండి హుస్నాబాద్ ఆర్యవైశ్య సంఘం భవనంలో డాక్టర్ నీరుమల్ల ప్రణయ్ కుమార్ ఎంబిబిఎస్, డి ఎన్ బి, అర్తో, సహకారంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు హుస్నాబాద్ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నిరుమల్ల శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణ మరియు మండల స్థాయి ఆర్యవైశ్య సోదర సోదరీమణులు ఇట్టి సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇట్టి అవకాశాన్ని వినియోగించుకొని అందరూ సకాలములో వచ్చి తమ పేరులు నమోదు చేసుకొని ఇట్టి సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## విద్యా వ్యవస్థ బలోపేతానికి ప్రత్యేక చర్యలు



### - కలెక్టర్ కుమార్ దీపక్

బెల్లంపల్లి ఆగస్టు 20 విజన్ ఆంధ్ర : కాసిపేట మండలంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ గురువారం పర్యటించారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి అదనపు గదులు, భోజనశాల నిర్మాణ పనులను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం పోషకాహారం అందించాలని, హాజరును ప్రతిరోజూ పర్యవేక్షించాలని సూచించారు.

పల్లంగూడలో గ్రామపంచాయతీ, వీఓ భవనాల నిర్మాణ పనులు, డంప్ కంపోస్ట్ పిట్, శాశ్వత కూరగాయల పందిరి సాగును పరిశీలించారు. ఆధునిక సాగు పద్ధతులతో రైతులకు అదనపు ఆదాయం వచ్చేలా ప్రోత్సహించాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇల్లు, ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ, పల్లె దవాఖానలను సందర్శించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. రేకులగూడలోని గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలను పరిశీలించి అదనపు గదులు, వంటశాల నిర్మాణ పనుల పురోగతిని తెలుసుకున్నారు. విద్యార్థుల సంఖ్య పెంచేందుకు చర్యలు తీసుకోవాలని, మెరుగైన వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సత్యనారాయణ సింగ్, ఎంపీవో సప్తర్ అలీ, కేజీబివి ఎస్,ఓ, సర్పంచ్, ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి నివాళి..

ఆర్మూర్ నిజామాబాద్ జిల్లా ఆగస్టు 20 (విజన్ ఆంధ్ర) : ఆర్మూర్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దివంగత మాజీ ప్రధాని భారతరత్న రాజీవ్ గాంధీ గారి జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన ఆర్మూర్ మున్సిపల్ చైర్ పర్సన్ గోనే లహరి రఘు గారు. మరియు ఆర్మూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాయిబాబా గౌడ్ గారు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# సింగరేణి కార్మికుడు గోపి కుటుంబాన్ని ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి డిమాండ్

భూపాలపల్లి జిల్లా ఆగస్టు 20 ( విజన్ ఆంధ్ర ) సింగరేణి ఏరియా పరిధిలోని 1 ఇంక్లైన్ మైన్‌లో విధులు నిర్వహిస్తున్న కార్మికుడు గోపాల గోపి మైన్‌లో ఊపిరాడక మృతి చెందడంతో విషయం తెలుసుకున్న భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి గారు సింగరేణి ఏరియా ఆసుపత్రికి వెళ్లారు. ఆసుపత్రిలో గోపి కుటుంబ సభ్యులను, ఆసుపత్రి ముందు నిరసన తెలుపుతున్న కార్మికులను పరామర్శించి వారికి మద్దతు తెలిపారు. అనంతరం సింగరేణి అధికారులతో మాట్లాడి కార్మికుల సమస్యలను, వారి డిమాండ్లను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. మైన్‌లో ప్రమాదం జరిగినా, ఇతర కారణాలతో కార్మికులకు ఏదైనా అనారోగ్య సమస్య లేదా ప్రమాదం ఎదురైనా వెంటనే ఆసుపత్రికి తరలించేందుకు ప్రత్యేక అంబులెన్స్, అందులో అవసరమైన ఫస్ట్ ఎయిడ్ పరికరాలు, ఒక డాక్టర్, ఇద్దరు టెక్నీషియన్లను అందుబాటులో ఉంచాలని సింగరేణి అధికారులను డిమాండ్ చేశారు. అలాగే మృతి చెందిన కార్మికుడు గోపి కుటుంబాన్ని సింగరేణి యాజమాన్యం అన్ని



విధాలుగా ఆదుకోవాలని, కుటుంబంలోని ఒకరికి వారి విద్యార్హతలకు అనుగుణంగా ఉద్యోగం కల్పించాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి డిమాండ్ చేశారు. అనంతరం గోపి పార్థివ దేహాన్ని సందర్శించి, కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## ఎల్-నినో ప్రభావం ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన సదస్సు

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఆగస్టు 20 : వాతావరణ మార్పులు, ఎల్-నినో ప్రభావం నేపథ్యంలో భవిష్యత్‌లో ఏర్పడే నీటి కొరతను ఎదుర్కొనేందుకు ప్రత్యామ్నాయ పంటల సాగు, నీటి సంరక్షణపై సిద్ధిపేట జిల్లా హుస్నాబాద్ రైతులకు అవగాహన కల్పించేందుకు గురువారం రోజున హుస్నాబాద్ రైతు వేదికలో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మరియు మండల ప్రత్యేక అధికారి కొండల్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి కొండల్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు నీటి లభ్యతను బట్టి పంటల ప్రణాళిక చేసుకోవాలని సూచించారు. సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో మరియు వేసవి కాలంలో నీటి ఎద్దడి ఏర్పడే అవకాశం ఉన్నందున అధిక నీటి అవసరం ఉన్న వరి సాగును తగ్గించి, తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ఆయిల్‌పామ్, కందులు, మినుములు, సజ్జ,రాగి, ఆముదం, పొద్దుతిరుగుడు, వేరుశనగ మరియు కూరగాయలు వంటి పంటలను నేల స్వభావం, నీటి లభ్యత, మార్కెట్ అవకాశాలను పరిగణనలోకి తీసుకొని సాగు చేయాలని రైతులకు సూచించారు. అలాగే వర్షపు నీటిని పొలంలోనే నిల్వ చేసుకునేందుకు ఫామ్ పాండ్‌ల నిర్మాణాన్ని ప్రోత్సహించాలని, ప్రతి నీటి చుక్కను పొదుపుగా వినియోగించుకోవాలని అధికారులు వివరించారు. పరిమిత నీటితో ఎక్కువ విస్తీర్ణంలో పంటలు సాగు చేయడం ద్వారా నీటి వినియోగ సామర్థ్యాన్ని పెంచడంతో పాటు రైతుల ఆదాయాన్ని పెంచుకునే అవకాశాలపై అవగాహన కల్పించారు. మండల వ్యవసాయ అధికారి



వేల్పుల పూజ ప్రత్యామ్నాయ పంటల సాగు, పంటల వైవిధ్యీకరణ మరియు ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు వరి సాగు తగ్గించి ఆరుతడి పంటల సాగును పెంచాలని సూచించారు. అదేవిధంగా ఆయిల్ పామ్ సాగుకు ప్రభుత్వం నుంచి వివిధ రకాల ప్రోత్సాహకాలు అందిస్తున్నందున, ప్రస్తుత నీటి పరిస్థితుల్లో ఆయిల్ పామ్ పంట రైతులకు దీర్ఘకాలికంగా లాభదాయకంగా ఉండే అవకాశం ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వి సురేష్, మునిసిపల్ చైర్మన్ దండి లక్ష్మి,వైస్ చైర్మన్ చిత్తారి పద్మ, మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,వైస్ చైర్మన్ బంక చందు, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, ఆత్మ కమిటీ చైర్మన్ జంగాపల్లి ఐలయ్య,మాజీ గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వివి రమణ,వెన్న రాజు,కౌన్సిలర్లు, వివిధ గ్రామాల సర్పంచులు మరియు హుస్నాబాద్ మండల రైతులు పాల్గొన్నారు.

## భూపాలపల్లి మండల విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం అధ్యక్షులుగా అందె నితిన్ చారి ఎన్నిక

భూపాలపల్లి జిల్లా ఆగస్టు 20 ( విజన్ ఆంధ్ర ) : జిల్లా కేంద్రంలో శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ప్రాంగణములో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం జిల్లా కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా వీణవంక శ్రీనివాసాచారి, ప్రధానకార్యదర్శి ఉదారపు రమేష్ చారి ఉపాధ్యక్షులు మోగులోజు భగవత్ చారి గౌరవ అధ్యక్షులు దోమకొండ రవీంద్రాచారి వర్కింగ్ ప్రెసిడెంట్:- చిర్లవంచ రమేష్ చారి ప్రచార కార్యదర్శి దోమకొండ రాజేంద్రాచారి ఆధ్వర్యంలో మరియు పట్టణ కమిటీ అధ్యక్షుడు మంచోజు కృష్ణమాచారి ప్రధాన



కార్యదర్శిపోనుగోటి శ్యామ్ కోశాధికారి అట్కాపురం చంద్రమౌళి ఆధ్వర్యంలో భూపాలపల్లి మండల కమిటీ వేయడం జరిగింది. కమిటి అధ్యక్షులు అందే నితిన్ చారి ఉపాధ్యక్షులు కాగితపు సత్యనారాయణ చారి ప్రధాన కార్యదర్శి అట్కాపురం తిరుపతి, కోశాధికారి కొత్తూరి శుక్రాచారి, వర్కింగ్ ప్రెసిడెంట్ రామినోజు పున్నామ చారి, ని వీరిని ఏకగ్రీవంగా ఎన్ను కోవడం జరిగింది. దీనికి గాను మండల సభ్యులు,నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.



# లంబాడి తండాలో సీసీ కెమెరాల ఏర్పాటు

బెల్లంపల్లి ఆగస్టు 20 విజన్ ఆంధ్ర : ప్రజల భద్రతకు సీసీ కెమెరాలు ఎంతో కీలకమని దేవాపూర్ ఎస్ఐ గంగారం అన్నారు. కాసిపేట మండలం లంబాడి తండా-డి గ్రామంలో 'నేను సైతం' కార్యక్రమంలో భాగంగా అజ్మీర తిరుపతి నాలుగు సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ గంగారం అజ్మీర తిరుపతిని అభినందించి సన్మానించారు. నేరాల నివారణ, నేరస్తుల గుర్తింపు, ట్రాఫిక్ నియంత్రణతో పాటు ప్రజల భద్రతలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని ఎస్ఐ తెలిపారు. అజ్మీర తిరుపతిని ఆదర్శంగా తీసుకుని ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. పోలీసు శాఖకు ప్రజల సహకారం ఉంటే నేరాలను మరింత సమర్థవంతంగా అరికట్టవచ్చని పేర్కొన్నారు.

# గజ్వేల్ లో భారతరత్న శ్రీ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

## - ఘన నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు

గజ్వేల్, 20 ఆగస్టు 2026 (విజన్ ఆంధ్ర) : భారత మాజీ ప్రధానమంత్రి, భారతరత్న, ఆధునిక భారత నిర్మాత స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా టీపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు, గజ్వేల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు, తిగుల్ మాజీ సర్పంచ్ కప్పర భాను ప్రకాష్ రావు ఆ మహానేతకు గజ్వేల్ కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ లో పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో సాంకేతిక, సమాచార విప్లవానికి నాంది పలికిన దూరదృష్టి గల నాయకుడు,18 సం.లు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించిన మహా నేత అని కొనియాడారు. దేశంలో శాంతి, సౌభ్రాతృత్వం, మత సామరస్యం, ఐక్యతను పెంపొందించాలనే సందేశంతో జరుపుకునే సద్భావనా దినోత్సవం ప్రజలందరికీ ఒక గొప్ప స్ఫూర్తిగా నిలుస్తుంది. 'సమైక్యతే మన శక్తి సద్భావన మన ప్రగతి' అనే స్ఫూర్తితో రాజీవ్ గాంధీ ఆశయాలను ఆదర్శంగా తీసుకొని, శాంతి, సౌభ్రాతృత్వం, సమానత్వం తో కూడిన బలమైన భారతదేశం నిర్మాణానికి మన వంతు కృషి చేద్దాం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బునారి రాజు, నాయకులు హనుమంత్ రెడ్డి, మనోజ్, ప్రశాంత్, లింగం, తదితరులు పాల్గొన్నారు.



# ప్రిన్సిపాల్ రూపారెడ్డి హత్యను తీవ్రంగా ఖండిస్తున్నాం...

**- ప్రైవేటు పాఠశాలల, కళాశాలల యాజమాన్యాల సంఘం..**

**- రూపారెడ్డికి ఘన నివాళులు..**



బోధన్, ఆగస్టు 20(విజన్ ఆంధ్ర) : నల్గొండ జిల్లా లోని ఓ ప్రైవేటు పాఠశాల ప్రిన్సిపాల్ రూపారెడ్డి హత్యను తీవ్రంగా ఖండిస్తున్నామని బోధన్ డివిజన్ ప్రైవేటు పాఠశాలల, కళాశాలల యాజమాన్యాల సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని మహాలక్ష్మి కల్యాణ మండపంలో బోధన్ డివిజన్ ప్రైవేటు పాఠశాలల, కళాశాలల యాజమాన్యాల సంఘం పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ప్రిన్సిపాల్ రూపారెడ్డి హత్య పట్ల విచారం వ్యక్తం చేశారు. ఆమె చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ట్రస్మా జిల్లా అధ్యక్షులు కొడాలి కిషోర్ మాట్లాడుతూ విద్యా బుద్ధులు నేర్పి ఉన్నతంగా తీర్చిదిద్దే ప్రిన్సిపాల్ ను పాఠశాల విద్యార్థులు అతి కిరాతకంగా తన ఇంట్లోనే 27సార్లు కత్తితో పొడిచి హత్య చేయడం దారుణమన్నారు. సదరు విద్యార్థి పాఠశాల కు ఫోన్ తీసుకువస్తే ఆ పాఠశాల యాజమాన్యం విద్యార్థిని ప్రశ్నిస్తే ఇంత దారుణానికి ఒడగొట్టడం పట్ల విచారం వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనలో తేడాలు కనిపిస్తే గమనించి సరిదిద్దాలని తెలిపారు. లేనిపక్షంలో పాఠశాల కళాశాల యాజమాన్యాలకు తెలియపరుస్తే విద్యార్థికి కౌన్సిలింగ్ చేసి సత్ప్రవర్తన కలిగే విధంగా చూస్తామని పేర్కొన్నారు. ప్రిన్సిపల్ రూపా రెడ్డి మృతి పట్ల విచారం వ్యక్తం చేస్తూ ప్రైవేటు పాఠశాలల, కళాశాలల యాజమాన్యాల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నేడు శుక్రవారం పాఠశాలల, కళాశాలల బంద్ పాటిస్తున్నట్లు తెలిపారు. ఇందుకు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా పట్టణ అధ్యక్షులు హరికృష్ణ, ప్రతినిధులు శ్రీనివాస్ రావు, సురేష్, కృష్ణ మోహన్, ఓవైస్, శ్రీనివాస్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# వర్గల్‌లో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతోత్సవం



గజ్వేల్ నియోజకవర్గం, 20 ఆగస్టు 2026 (విజన్ ఆంధ్ర) : పీఎం శ్రీ జవహర్ నవోదయ విద్యాలయ, వర్గల్‌లో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతోత్సవాన్ని గురువారం నాడు ఘనంగా నిర్వహించినట్లు విద్యాలయ ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపాల్ జే. నాగ భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. మార్నింగ్ అసెంబ్లీలో భాగంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలన, రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు రాజీవ్ గాంధీ దేశానికి అందించిన విశిష్ట సేవల గురించి ప్రసంగించారు. ఈ సందర్భంగా కంప్యూటర్ ఉపాధ్యాయులు అమర్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ జీవిత విశేషాల పై రూపొందించిన ఒక చిన్న డాక్యుమెంటరీని విద్యార్థులు, ఉపాధ్యాయులకు ప్రదర్శించారు. గణిత ఉపాధ్యాయుడు సీఎంవి శేషు మాట్లాడుతూ... భారతదేశం శాస్త్ర మరియు సాంకేతిక రంగాల్లో అగ్రగామిగా నిలవడానికి రాజీవ్ గాంధీ తీసుకున్న సాహసోపేతమైన నిర్ణయాలే కారణమని కొనియాడారు. దేశంలోనే మొట్టమొదటి సూపర్ కంప్యూటర్‌ను ఆయన ఆవిష్కరించిన తీరును గుర్తుచేశారు. అంతేకాకుండా, 1986 నూతన విద్యా విధానం ద్వారా నవోదయ విద్యాలయాల స్థాపనకు విశేష కృషి చేశారని, ఆ నమూనా ఫలితంగానే నేడు దేశవ్యాప్తంగా సుమారు 665 నవోదయ విద్యాలయాలు అద్భుతమైన ఫలితాలతో విద్యా రంగంలో రాణిస్తున్నాయని తెలిపారు. ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపాల్ జే. నాగ భాస్కర్ మాట్లాడుతూ... రాజీవ్ గాంధీ పరిణతి చెందిన గొప్ప దార్శనికుడని కొనియాడారు. 1984 నుండి 1989 వరకు తన పాలనా కాలంలో దేశాన్ని అన్ని రంగాల్లో ప్రగతిపథంలో నడిపించడానికి ఎన్నో విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నారని గుర్తుచేశారు. అనంతరం అందరి చేత 'సద్భావన దివస్' ప్రతిజ్ఞ చేయించారు. ఈ మొత్తం కార్యక్రమానికి తెలుగు ఉపాధ్యాయుడు ఎం. విజయ్ కుమార్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కోర్వోల్ గ్రామంలో రూ.4 కోట్లతో రోడ్డు పనులకు శ్రీకారం

## సుల్తాన్‌పూర్--కోర్వోల్ బీటీ రోడ్డు, కాశీం షాపు నుంచి టవర్ వరకు సీసీ రోడ్డు పనులు ప్రారంభం

చౌటకూర్ ఆగస్టు 20 (విజన్ ఆంధ్ర) :- సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండల పరిధిలోని కోర్వోల్ గ్రామంలో సుమారు రూ. 4 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న రోడ్డు అభివృద్ధి పనులకు గురువారం శ్రీకారం చుట్టారు. హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో, రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సహకారంతో ఈ పనులను చేపట్టారు. హైదరాబాద్ నగర భవిష్యత్తు, రాబోయే 20 ఏళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రీజినల్ రింగ్ రోడ్డు పరిసర ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోంది. ఇందులో భాగంగానే కోర్వోల్, సుల్తాన్‌పూర్ తదితర గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ఈ రోడ్డు పనులు ప్రారంభించినట్లు స్థానిక నాయకులు తెలిపారు. ఈ అభివృద్ధి పనుల్లో భాగంగా సుల్తాన్‌పూర్ నుంచి కోర్వోల్ వరకు సుమారు 2.5 కిలోమీటర్ల మేర బీటీ రోడ్డు, అలాగే కాశీం షాపు నుంచి టవర్ వరకు సుమారు అర కిలోమీటరు మేర సీసీ రోడ్డు నిర్మించనున్నారు. ఈ పనులు పూర్తయితే కోర్వోల్‌తో పాటు పరిసర గ్రామాల ప్రజలకు రాకపోకలు మరింత సులభతరం కానున్నాయి. ముఖ్యంగా వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్లకు తరలించే రైతులకు, నిత్యం ప్రయాణించే విద్యార్థులు, ఉద్యోగులు, వాహనదారులకు ఎంతగానో ప్రయోజనం చేకూరనుంది. గ్రామ సర్పంచ్ సునీత ప్రవీణ్‌రెడ్డి, ఉపసర్పంచ్ ప్రవీణ్ అప్పల గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా గ్రామస్తులు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించిన మంత్రి దామోదర్ రాజనర్సింహకు కృతజ్ఞతలు తెలిపారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని నాయకులు సంబంధిత కాంట్రాక్టర్లు, అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో సరాపల్లి రామచంద్రరెడ్డి, కోర్వోల్ మాజీ సర్పంచ్ నాగులపల్లి శ్రీహరి, చక్రియాల్ సర్పంచ్ అనుసుజ రాజశేఖర్, అంగడిపేట సర్పంచ్ గణేష్, ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి, కోర్వోల్ వార్డు సభ్యులు మన్నె అరుణ్‌కుమార్, జిల్లా మమత, గ్రామ పెద్దలు వట్టాకుల ప్రభురెడ్డి, మాజీ సర్పంచ్ కౌలగారి నరసింహారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ చందాపురం ముకుందం, సాయన్న, యాదిరెడ్డి, సార రాజ్‌కుమార్, సీతారాం వెంకటరెడ్డి, చక్రియాల్ శ్రీను, బస వెంకటేశం, చందాపురం రమేష్, చందాపురం అనిల్, బేగరి మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.



## గజ్వేల్‌లో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

గజ్వేల్, 20 ఆగస్టు 2026 (విజన్ ఆంధ్ర) : భారత మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను గజ్వేల్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వంటేరు కొండల్ రెడ్డి, పార్టీ నాయకులు మరియు కార్యకర్తలతో కలిసి రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వంటేరు కొండల్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించిన ఘనత రాజీవ్ గాంధీకే దక్కుతుందని కొనియాడారు. దేశ యువత పై ఉన్న నమ్మకంతో ఆయన తీసుకున్న ఈ నిర్ణయం భారతదేశ ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసిందని అన్నారు. అలాగే, దేశాన్ని సాంకేతికంగా ముందుకు నడిపేందుకు ఐటీ విప్లవాన్ని తీసుకువచ్చిన ఆధునిక భారతదేశ నిర్మాత రాజీవ్ గాంధీ అని గుర్తుచేశారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త పునరంకితమై పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, కౌన్సిలర్లు విష్ణువర్ధన్ రెడ్డి, నక్క సంతోషి రాములు గౌడ్, టీపీసీసీ కార్యదర్శి నాయిని యాదగిరి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుఖేందర్ రెడ్డి, నాయకులు నక్క రేగొండ, నంగునూరి సత్యనారాయణ, సమీర్, షరీఫ్, గాడిపల్లి శ్రీనివాస్, ఊడెం శ్రీనివాస్ రెడ్డి, అజార్, సబ్బని నరేష్, గజ్వేల్ సాయిలు, శ్రావణ్, కాంగ్రెస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పాముకాటుతో వాచ్‌మన్ మృతి

పాముకాటుతో ఒక్కసారిగా స్పృహ కోల్పోయిన గోపి అక్కడే కుప్పకూలిపోయాడు. వెంటనే అప్రమత్తమైన కుటుంబ సభ్యులు గోపిని సూరారంలోని మల్లారెడ్డి ఆస్పత్రికి తరలించారు. అక్కడ వైద్యులు చికిత్స అందించినప్పటికీ పరిస్థితి విషమించడంతో గోపి మృతి చెందినట్లు ఆస్పత్రి సిబ్బంది తెలిపారు. ఈ ఘటనపై ఆస్పత్రి సిబ్బంది దుండిగల్ పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనకు సంబంధించిన వివరాలను సేకరించి దర్యాప్తు చేపట్టారు. పాముకాటు ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది.

పాముకాటుతో వాచ్‌మన్ మృతి చెందడంతో బౌరంపేట్‌లో విషాదఛాయలు అలుముకున్నాయి. నిర్మాణ ప్రాంతాల్లో పనిచేసే కార్మికులు, వాచ్‌మన్లు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని స్థానికులు పేర్కొన్నారు.

## తెలంగాణ వ్యాప్తంగా సమన్యాయం, సమాన అభివృద్ధి కల్పించాలి

**- రేవంత్ రెడ్డి సర్కార్ ప్రాంతీయ వైషమ్యాలు పెంచడం తగదు**

**- గజ్వేల్ బిఆర్ఎస్ నేత ఎన్.సి. సంతోష్**



గజ్వేల్, 20 ఆగస్టు 2026 (విజన్ ఆంధ్ర) : ఉత్తర తెలంగాణ అభివృద్ధి అనేది దక్షిణ తెలంగాణతో విభేదాలు సృష్టించడం కోసం కాదు, తెలంగాణలోని ప్రతి ప్రాంతానికి సమాన అభివృద్ధి, సమాన అవకాశాలు మరియు సమన్యాయం అందించడమే ముఖ్య లక్ష్యమని గజ్వేల్ బిఆర్ఎస్ నాయకులు ఎన్.సి. సంతోష్ స్పష్టం చేశారు. ఉత్తర తెలంగాణ ప్రాంతాన్ని పరిశీలిస్తే హైదరాబాద్, సిద్దిపేట, కరీంనగర్, ఆదిలాబాద్ వంటి కీలక ప్రాంతాలు ఉన్నాయని, అదే విధంగా దక్షిణ తెలంగాణలో మహబూబ్ నగర్, జడ్చర్ల, నల్గొండ, వికారాబాద్, తాండూర్ వంటి ముఖ్య ప్రాంతాలు ఉన్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చినప్పటి నుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఖరిలో స్పష్టమైన వివక్ష ధోరణి కనిపిస్తోందని ఎన్.సి. సంతోష్ ఆరోపించారు. ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి 30 వేల ఎకరాల్లో నిర్మిస్తామంటున్న 'ఫ్యూచర్ సిటీ' ప్రాజెక్టును పూర్తిగా దక్షిణ తెలంగాణలోనే కేటాయిస్తున్నారని, మరి ఉత్తర తెలంగాణ భవిష్యత్తు మరియు పరిస్థితి ఏమిటో సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. దక్షిణ తెలంగాణకు సంబంధించి పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి ఎంత ఖర్చైనా భరించి రైతులకు నీరందిస్తే మనడం శుభ పరిణామమే నని, కానీ ఉత్తర తెలంగాణకు జీవధార అయిన కాళేశ్వరం ప్రాజెక్టును ఎగతాళి చేస్తూ "కూలేశ్వరం" అని వ్యాఖ్యానించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఆర్ఆర్ఆర్ నిర్మాణంలో మొదటి ఫేజ్ కింద ఉత్తర భాగాన్ని చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నప్పటికీ, రేవంత్ రెడ్డి ప్రభుత్వ నిర్లక్ష్యం మరియు ఉదాసీనత వల్లే సంవత్సరాలుగా పనులు ముందుకు సాగడం లేదని విమర్శించారు. పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో భోగాపురం ఎయిర్‌పోర్టును అద్భుతంగా పూర్తి చేసి విమానాల రాకపోకలు ప్రారంభించినా, తెలంగాణలో వరంగల్ ఎయిర్‌పోర్ట్ ఎందుకు నిర్లక్ష్యానికి గురవుతుందో ప్రభుత్వం జవాబు చెప్పాలన్నారు. దక్షిణ తెలంగాణ అభివృద్ధితో పాటు ఉత్తర తెలంగాణ కూడా సమాంతరంగా అభివృద్ధి పథంలో ముందుకు సాగేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూచించారు. ఒక నిర్దిష్ట ప్రాంతానికి మాత్రమే కాకుండా, యావత్ తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా వ్యవహరిస్తూ అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధికై కృషి చేయాలని డిమాండ్ చేశారు.

# బడిబాట ప్రభావం

**- దివ్యాంగ విద్యార్థికి ట్రైసైకిల్ అందజేత**

**- పాల్గొన్న మండల విద్యాధికారి శంకర్**



సదాశివపేట : విజన్ ఆంధ్ర : నిజాంపూర్ కాలనీకి చెందిన కుర్మ శంకర్ – రాములమ్మ దంపతుల కుమారుడు మహేష్. చిన్నతనంలోనే తండ్రి మరణించడంతో,తల్లి పేదరికంలోనూ ఒంటరిగానే మహేష్ బాగోగులను చూసుకుంటూ పెంచుతోంది. మహేష్ ప్రాథమిక విద్యను నిజాంపూర్ కాలనీలో పూర్తి చేశాడు. కండరాల,ఎముకల వైకల్యంతో బాధపడుతున్న మహేష్ ఎటు వెళ్లాలన్నా తీవ్ర ఇబ్బందులు పడుతున్నాడు. ఈ సందర్భంలో

మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నిజాంపూర్ కాలనీ ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ మరియు ఉపాధ్యాయులు జూన్ నెల బడిబాట కార్యక్రమంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలను గుర్తించే భాగంలో భాగంగా భాగంగా రాములమ్మ ఇంటికి వెళ్లారు .ఈ సందర్భంగా రాములమ్మ తన కుమారుడు మహేష్ పడే బాధలను వివరించి మహేష్ కు ట్రై సైకిల్ అవసరం గురించి వివరించింది.

ఈ విషయాన్ని రామకృష్ణ వెంటనే మండల విద్యాధికారి శంకర్ మరియు సదాశివపేట భవిత సెంటర్లో స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ గా విధులు నిర్వహిస్తున్న నవీన దృష్టికి తీసుకెళ్లారు.నవీన వెంటనే జిల్లా సి.యం.ఓ భీమ్ గౌండ కు సమాచారం అందించారు.

జిల్లా అధికారుల చొరవతో గురువారం రోజున నవీన స్వయంగా రాములమ్మను సంగారెడ్డికి తీసుకెళ్లి మహేష్ కు ట్రైసైకిల్ అందజేశారు.ట్రైసైకిల్ అందుకున్న వెంటనే మహేష్ మోహంలో ఆనందం వెల్లివిరిసింది. ఎప్పటినుండో తీరని కోరిక తీరడంతో తల్లి ఆనందానికి అవధులు లేకుండా పోయింది. కన్నీళ్ల పర్యంతం దాల్చింది. దీనితో ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడిబాట ఆవశ్యకత మరోసారి రుజువైనది.

దీంతో మహేష్ కుటుంబం మండల విద్యాధికారి శంకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ ఉపాధ్యాయులకు,నవీనకు మరియు జిల్లా అధికారులకు అభినందనలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నవనీత, సునీత, అక్బర్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత లక్ష్యాలు సాధించాలి

**-పురుమాండ్ల శ్రీనివాసరెడ్డి, మండల విద్యాధికారి, నంగునూరు**

నంగునూరు మండలం ఆగస్టు 20 విజన్ ఆంధ్ర : విద్యార్థులు పట్టుదల, క్రమశిక్షణతో విద్యను అభ్యసించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని నంగునూరు మండల విద్యాధికారి పురుమాండ్ల శ్రీనివాసరెడ్డి ఆకాంక్షించారు. విద్యార్థులు క్రమశిక్షణను జీవితంలో భాగంగా చేసుకుని ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు కృషి చేయాలని సూచించారు. అక్కెనపల్లి పీఎం శ్రీ తెలంగాణ మోడల్ స్కూల్ జూనియర్ కాలేజీలో సీనియర్ ఇంటర్మీడియట్ విద్యార్థుల ఆధ్వర్యంలో ఇంటర్ మొదటి సంవత్సరం, ఆరవ తరగతిలో నూతనంగా ప్రవేశం పొందిన విద్యార్థులకు నిర్వహించిన ఫ్రెషర్స్ డే వేడుకలకు శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పాఠశాల ప్రిన్సిపాల్ మంద జానయ్య అధ్యక్షతన కార్యక్రమం ఘనంగా జరిగింది.

ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలను అలవర్చుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అందించే మార్గదర్శకాలను పాటిస్తూ విద్యలో రాణించడంతో పాటు అన్ని రంగాల్లో ప్రతిభను చాటుకోవాలని అన్నారు. ప్రిన్సిపాల్ మంద జానయ్య నూతన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని సూచించారు. విద్యార్థులు తమ ప్రతిభను అన్ని రంగాల్లో ప్రదర్శిస్తూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు.

సీనియర్ లెక్చరర్ డా. శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు నాణ్యమైన విద్యను అభ్యసించేందుకు మోడల్ జూనియర్ కళాశాల అనువైన వేదిక అని తెలిపారు. విద్యార్థులు అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు.

ఫ్రెషర్స్ డే సందర్భంగా సీనియర్ ఇంటర్మీడియట్ విద్యార్థులు నూతనంగా చేరిన జూనియర్ ఇంటర్మీడియట్, ఆరవ తరగతి విద్యార్థులకు ఆత్మీయ స్వాగతం పలికారు. విద్యార్థుల్లో స్నేహభావం, ఆత్మవిశ్వాసం, సృజనాత్మకతను పెంపొందించేలా వివిధ సాంస్కృతిక, వినోద కార్యక్రమాలను నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు ఎ. శ్రీనివాస్, సి.హెచ్. రజని, శ్రీనివాస్, నర్సయ్య, సుధాకర్, పరశురాములు, రవీందర్‌రెడ్డి, స్వాతి, నరేష్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడంతో ఫ్రెషర్స్ డే వేడుకలు విజయవంతంగా ముగిశాయి.

## రాజీవ్‌గాంధీ ఆశయాలతో ముందుకు సాగాలి

### ఘనంగా జయంతి వేడుకలు.. నూతన ఓటర్లకు ధ్రువీకరణ పత్రాలు



గాదిగూడ,ఆగస్టు 20(విజన్ ఆంధ్ర):భారత మాజీ ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను గురువారం గాదిగూడ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.మండలంలోని లోకారి--కే గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సిడాం వామన్ మాట్లాడుతూ.. రాజీవ్‌గాంధీ దేశ అభివృద్ధి, యువత సాధికారత, సాంకేతిక రంగం పురోగతికి విశేష కృషి చేశారని గుర్తు చేశారు.ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ప్రజలకు సేవ చేయాలని పిలుపునిచ్చారు. జయంతి వేడుకల సందర్భంగా నూతన ఓటర్లకు ధ్రువీకరణ పత్రాలను అందజేసినట్లు తెలిపారు.కార్యక్రమంలో మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షురాలు మాండడి పుష్పలత, జాకు సర్పంచ్, మండల అధ్యక్షుడు సిడాం వామన్, మాజీ అధ్యక్షుడు గేడాం పరుశురాం, ఉపాధ్యక్షుడు అడె గణేష్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు మాడవి భరత్, యూత్ అధ్యక్షుడు సిడాం అంబురావ్, మాజీ సర్పంచ్ ఉద్దే రాజు, గేడాం షేద్యూ, కుంరా గంగారాం తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ హయంలోనే గ్రామాల అభివృద్ధి

ఇబ్రహీంపట్నం, ఆగస్టు 20 (విజన్ ఆంధ్ర ) : అభివృద్ధిలో నెంబర్ వన్ గా ఇబ్రహీంపట్నం నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి స్పష్టం చేశారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అభివృద్దే లక్ష్యంగా ఇప్పటివరకు దృష్టి సారించానని, ఇకమీదట పిచ్చి ప్రేలాపనలు చేస్తున్న వారి భరతం పడతామని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి హెచ్చరించారు. ఇబ్రహీంపట్నం మండలం పోచారం గ్రామంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో రూ. 1.05కోట్ల అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే శ్రీకారం చుట్టారు. ముందుగా రూ.20 కోట్ల వ్యయంతో నిర్మించిన గ్రామపంచాయతీ నూతన భవనాన్ని ప్రారంభించారు. పంచాయతీ సిబ్బందితో సరదాగా సంభాషిస్తూ వారి సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారు. అలాగే గ్రామంలో రూ.50 లక్షలతో నిర్మించిన భూగర్భ డ్రైనేజీని, రూ.5 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు. అలాగే, మరో రూ.20 లక్షల వ్యయంతో భూగర్భ డ్రైనేజీ, రూ.10 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి మల్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. పోచారం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవంలో లబ్ధిదారులతో కలిసి మల్ రెడ్డి రంగారెడ్డి గృహప్రవేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఏళ్లతరబడిగా దోచుకున్న వారికి, కోట్ల రూపాయలు తెచ్చి తాను అభివృద్ధి చేస్తుంటే కడుపుమంటగా ఉందన్నారు. అందుకే సోషల్ మీడియాలో పిచ్చిపిచ్చి పోస్టులు చేయిస్తున్నారని మండిపడ్డారు. ఇకపై తీరు మారకుంటే తాట తీయాల్సి వస్తుందని స్పష్టం చేశారు. ఇదే తీరుగా వ్యవహరిస్తే కాంగ్రెస్ కార్యకర్తలు ఉరికించి కొడతారని హెచ్చరించారు. వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపడుతుంటే, కొందరూ ఓర్వలేక లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. అభివృద్ధిలో ఎక్కడ కూడా రాజీపడే ప్రసక్తే లేదని హెచ్చరించారు. పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ మహిపాల్, గ్రామ సర్పంచ్ తాళ్ళపల్లి వెంకటేష్, ఉపసర్పంచ్ కృష్ణ, వార్డు సభ్యులు, డీఈ సీతారం, ఏఈ శ్రీనివాస్, సూపరిండెంట్ జంగయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షులు లింగం, కొంగరకలాన్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెనమోని రమేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు చిన్న, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు శివ, కీలుకత్తి మహేష్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి విజిలెన్స్ కమిటీ సభ్యురాలిగా శ్రీమతి పంజా కల్పన గారు నియామకం..

మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 20( విజన్ ఆంధ్ర) :తొర్రూరు: మహబూబాబాద్ జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీల నివారణకు ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీలో తొర్రూరు పట్టణానికి చెందిన శ్రీమతి పంజా కల్పన గారికి సభ్యురాలిగా అవకాశం లభించింది. ఈ సందర్భంగా పంజా కల్పన గారు హర్షం వ్యక్తం చేశారు. ‌మాల/మాల సామాజిక వర్గానికి చెందిన తనకు ఈ కీలకమైన కమిటీలో సభ్యురాలిగా అవకాశం కల్పించిన పాలకుర్తి శాసనసభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి గారికి, శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారికి పంజా కల్పన గారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన ఎమ్మెల్యే యశస్విని, ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని ఆమె పేర్కొన్నారు. కమిటీ సభ్యురాలిగా తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ఎస్సీ/ఎస్టీ వర్గాల హక్కుల పరిరక్షణకు, అట్రాసిటీ బాధితులకు సకాలంలో న్యాయం అందేలా తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

మహబూబాబాద్ జిల్లా కలెక్టర్, కమిటీ చైర్‌పర్సన్ శ్రీమతి స్నేహ శబరిష్, ఐఏఎస్ గారి ఆధ్వర్యంలో ఈ కమిటీ పనిచేయనుంది. ఎస్సీ/ఎస్టీ (అట్రాసిటీల నివారణ) చట్టం అమలు, బాధితులకు న్యాయం, పరిహారం, పునరావాసం తదితర అంశాలపై కమిటీ సమీక్షించి, బాధితులకు అండగా నిలవనుంది.

తనకు లభించిన ఈ అవకాశాన్ని సామాజిక బాధ్యతగా భావించి, అణగారిన వర్గాల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేస్తానని పంజా కల్పన గారు స్పష్టం చేశారు.

# ఎల్-నినో ప్రభావంపై రైతులకు అవగాహన..

- నీటి పొదుపుపై అధికారుల సూచనలు
- ఎల్-నినో ప్రభావంతో నీటి ఎద్దడి పొంచి ఉంది
- ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన

నంగునూరు మండలం ఆగస్టు 20 విజన్ ఆంధ్ర : వాతావరణ మార్పులు, ఎల్-నినో పరిస్థితుల ప్రభావంతో సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో, అలాగే వేసవి కాలంలో తీవ్ర నీటి ఎద్దడి ఏర్పడే అవకాశం ఉందని నంగునూరు మండల ప్రత్యేకాధికారి శివరంజని తెలిపారు. తక్కువ నీటితో అధిక దిగుబడి, ఆదాయం పొందే ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయడంతో పాటు నీటి సంరక్షణ చర్యలకు ప్రాధాన్యత ఇవ్వాలని రైతులకు సూచించారు.

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట రైతు వేదికలో మండల ప్రత్యేకాధికారి శివరంజని ఆధ్వర్యంలో ఎల్-నినో ప్రభావం, ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు ముందస్తు ప్రణాళికతో పంటల సాగు చేపట్టాలని సూచించారు. బోరు బావుల వద్ద ఇంకుడు గుంతలు, పంట గుంతలు నిర్మించుకోవడం ద్వారా వర్షపు నీటిని భూగర్భ జలాలుగా మార్చుకోవచ్చని తెలిపారు. నీటి లభ్యతను బట్టి పంటలను ఎంపిక చేసుకోవాలని చెప్పారు. నీటి వృథాను అరికట్టి ప్రతి నీటి బొట్టును పొదుపుగా వినియోగించుకోవాలని సూచించారు. ప్రభుత్వ సూచనల మేరకు ఎల్-నినో ప్రభావంపై రైతులకు సమగ్ర అవగాహన కల్పించేందుకు ప్రత్యేక సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. అయితే అధికారులు ఎల్-నినో ప్రభావంపై నామమాత్రంగానే అవగాహన కల్పిస్తున్నారని పలువురు సర్పంచులు అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని అధికారులు సూచిస్తున్నారే తప్ప, అందుకు అవసరమైన విత్తనాలను మాత్రం సరఫరా చేయడం లేదని సర్పంచులు రేకులపల్లి సంతోష్ రెడ్డి, సోమిరెడ్డి నరేష్ రెడ్డి, గోక మహిపాల్‌రెడ్డి విమర్శించారు. ప్రతి సమావేశంలో పామాయిల్ సాగు చేయాలని అధికారులు సూచిస్తున్నారని, అయితే పామాయిల్ సాగు చేసే రైతులకు ఉపాధి హామీ పథకం ద్వారా తగినంత ప్రయోజనం అందడం లేదని వారు పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకంలో పశువుల పాక, భూమి చదును చేయడం తదితర పనులకు పొందే ప్రయోజనాలను కలుపుకుని ఒక్కో కుటుంబానికి రూ.2 లక్షల పరిమితి ఉండటంతో పామాయిల్ సాగు చేపట్టే రైతులు పూర్తి స్థాయిలో లబ్ధి పొందలేక పోతున్నారని తెలిపారు. పామాయిల్ సాగును ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం, ఆ సాగు చేసే రైతులకు ఉపాధి హామీ పథకం కింద మరింత ప్రయోజనం కల్పించేలా నిబంధనలను సడలించాలని సర్పంచులు కోరారు. రైతుల సమస్యలను అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పామాయిల్ సాగు రైతులకు తగిన లబ్ధి చేకూరేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శనిగరం స్వాతి, ఎంపీడీఓ ప్రభాకర రావు, ఎంపీఓ, ఏపీఓ, ఏఈఓలు, ఆయా గ్రామాల సర్పంచులు, రైతులు పాల్గొన్నారు.

# ఎల్నినో ప్రభావంపై అధికారుల అవగాహన

- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- ఎంపీడీఓ మహబూబ్ అలీ

కుకునూరుపల్లి, ఆగస్టు 20,విజన్ ఆంధ్ర : ఎల్నినో ప్రభావం ఎక్కువగా ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీఓ మహబూబ్ అలీ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో వాతావరణ మార్పులు, ఎల్-నినో ప్రభావం నేపథ్యంలో భవిష్యత్‌లో ఏర్పడే నీటి కొరతను ఎదుర్కొనేందుకు ప్రత్యామ్నాయ పంటల సాగు, నీటి సంరక్షణపై అవగాహన కల్పించేందుకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు అధికారులు మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు ఆయిల్‌పామ్, కందులు, మినుములు, సజ్జ, రాగి, ఆముదం, పొద్దుతిరుగుడు, వేరుశనగ, నువ్వులు, కూరగాయలు వంటి పంటలను నేల స్వభావం, నీటి లభ్యత, మార్కెట్ అవకాశాలను పరిగణనలోకి తీసుకొని సాగు చేయాలని రైతులకు సూచించారు. మండల వ్యవసాయ అధికారి గోవిందరాజు మాట్లాడుతూ ప్రత్యామ్నాయ పంటల సాగు, పంటల వైవిధ్యీకరణ, నీటి పొదుపు పద్ధతులపై రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలోమార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీఓ నాగభూషణం, ఎంఈఓ బచ్చలి సత్తయ్య, విద్యుత్ శాఖ ఏఈ రాజేంద్రప్రసాద్, మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు ఆకుల భద్రప్ప,గ్రామాల సర్పంచ్‌లు, ఏఈఓలు, రమ్య శ్రీ, శ్రీహరి, మండల రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థులు శ్రద్ధగా చదివి ఉన్నత స్థానంలో నిలవాలి

స్టేషన్ ఘన్‌పూర్, ఆగస్టు 20, (విజన్ ఆంధ్ర): విద్యార్థినీ, విద్యార్థులు శ్రద్ధగా చదివి ఉన్నత స్థానంలో నిలవాలని దుర్గా సిరామిక్స్ అధినేత వడ్లమూడి యాక నారాయణ అన్నారు. గురువారం మండలంలోని తాటికొండ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎఫ్ఏ 1 పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతి అందజేశారు. శివకేశ్వర్, సంతోష్, శాన్వి, అభిరామ్, అశ్విత విద్యార్థులకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల చొప్పున ఐదువేలను అందించారు. అనంతరం యాకనారాయణ మాట్లాడుతూ ఇక నుంచి ప్రతి నెల పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన ఐదుగురు విద్యార్థులకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల చొప్పున ఈ విద్యా సంవత్సరం ముగిసే వరకు అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మారపాక సుజన, పాఠశాల చైర్మన్ బేతి మంజుల, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెనుమాటి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు రుద్ర, లింగమూర్తి, రంజిత్ కుమార్, శ్రీనివాస్, మురళి, కృప, సలావుద్దీన్, పీడీ గిరెడ్డి ప్రమోద్ రెడ్డి, సోమేశ్వరి, జగదీష్, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తమిళనాడు అరుణాచల క్షేత్రంలో ప్రత్యేక పూజలు చేసిన విజితా రెడ్డి దంపతులు

**కల్వకుర్తి ప్రజల సంక్షేమం కోసం అరుణాచలేశ్వరుడిని ప్రార్థించా: డా. విజితా రెడ్డి**



ఉమ్మడి పాలమూరు జిల్లా, విజన్ ఆంధ్ర,ఆగస్టు 20: భక్తి భావంతో తమిళనాడు రాష్ట్రం, తిరువణ్ణామలై జిల్లా అరుణాచలం లోని ప్రసిద్ధ శ్రీ అరుణాచలేశ్వర స్వామి వారిని తెలంగాణ ఉద్యమకారురాలు, కల్వకుర్తి బీఆర్ఎస్ పార్టీ మాజీ ఇన్చార్జి డాక్టర్ విజితా రెడ్డి తన భర్తతో కలిసి గురువారం దర్శించుకున్నారు.

ఆలయానికి చేరుకున్న దంపతులకు ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక అభిషేకం, కుంకుమార్చన, బిల్వార్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజల సుఖ సంతోషాలు, రాష్ట్ర అభివృద్ధి, కల్వకుర్తి నియోజకవర్గంలోని ప్రజల సంక్షేమం కోసం ప్రత్యేకంగా పూజలు చేశారు.

పూజల అనంతరం దంపతులు 14 కి.మీ. గిరి ప్రదక్షిణ చేశారు. “గిరి చుట్టూ ప్రదక్షిణ చేయడం వల్ల సకల పాపాలు తొలగిపోతాయని, కోరిన కోరికలు నెరవేరుతాయని భక్తుల నమ్మకం. అందుకే మేము కూడా కల్వకుర్తి ప్రజల మంచి కోసం ప్రదక్షిణ చేశాము” అని విజితా రెడ్డి తెలిపారు.

ఆలయ అర్చకులు విజితా రెడ్డి దంపతులను వేద మంత్రాలతో ఆశీర్వదించి, శివప్రసాదం, తీర్థం, శాలువాతో సత్కరించారు.

ఈ సందర్భంగా విజితా రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, “అరుణాచల శివయ్య కరుణతో రాష్ట్రంలో శాంతి, సుభిక్షత వెల్లివిరియాలి. రైతులు, విద్యార్థులు, మహిళలు అందరూ బాగుండాలని మొక్కుకున్నాను. కల్వకుర్తి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని స్వామివారిని ప్రార్థించాను” అని అన్నారు. ఈ కార్యక్రమంలో విజితా రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ గారి జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన పరకాల కాంగ్రెస్ పార్టీ నాయకులు

హనుమకొండ జిల్లా పరకాల విజన్ ఆంధ్ర ఆగస్టు 20 : మాజీ ప్రధానమంత్రి భారతరత్న ఆధునిక భారత నిర్మాత స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా క్యాంప్ ఆఫీస్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఒంటేరు శ్రవణ్ కుమార్ గారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రాజీవ్ గాంధీ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో శాంతి సౌభ్రమతత్వం మత సామ్రాజ్యం ఐక్యతను పెంపొందించాలని సందేశంతో జరుపుకునే సద్భావన దినోత్సవం ప్రజలందరికీ ఒక గొప్ప స్ఫూర్తిగా నిలుస్తుందని చెప్పారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా కమిటీ నాయకులు,మున్సిపల్ కౌన్సిలర్స్,సమన్వయ కమిటీ సభ్యులు,పరకాల నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# జానకంపేట ఫైరింగ్ కేంద్రంలో పోలీసు సిబ్బందికి ఫైరింగ్ ప్రాక్టీస్ నిర్వహణ

**పోలీస్ కమీషనర్ సాయి చైతన్య..**

బోధన్, ఆగష్టు20 (విజన్ ఆంధ్ర) : బోధన్ డివిజన్ ఎడపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని జానకంపేట వద్ద గల పోలీస్ ఫైరింగ్ కేంద్రంలో జిల్లా పోలీసు సిబ్బందికి ఫైరింగ్ ప్రాక్టీస్ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బంది విధుల్లో భాగంగా వినియోగించే ఆయుధాలపై పూర్తి అవగాహన కలిగి ఉండేలా, ఆయుధాలను సురక్షితంగా, సమర్థవంతంగా వినియోగించే విధంగా ప్రాక్టికల్ శిక్షణ అందించారు. సిబ్బంది నిర్ణీత లక్ష్యాలపై ఫైరింగ్ నిర్వహిస్తూ లక్ష్యసాధన, ఖచ్చితత్వం, ఏకాగ్రత , ఆయుధాల వినియోగ నైపుణ్యాలను మెరుగుపరుచుకున్నారు. ఈ సందర్భంగా గురువారం సాయి చైతన్య ఫైరింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. అత్యవసర పరిస్థితులు, నేరస్తులపై చర్యలు, శాంతిభద్రతల పరిరక్షణ వంటి సందర్భాల్లో పోలీసులు తక్షణమే స్పందించాల్సి ఉంటుందని, అందుకు నిరంతర ఫైరింగ్ ప్రాక్టీస్ ఎంతో అవసరమని పోలీస్ కమిషనర్ సాయి చైతన్య పేర్కొన్నారు. అదేవిధంగా ఆయుధాలను వినియోగించే సమయంలో భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని , క్రమశిక్షణతో వ్యవహరించాలని సిబ్బందికి సూచించారు. ప్రతి పోలీసు సిబ్బంది తమ ఫైరింగ్ నైపుణ్యాలను నిరంతరం మెరుగుపరుచుకుని , విధి నిర్వహణలో మరింత సమర్థవంతంగా పనిచేసేలా సిద్ధంగా ఉండాలని పోలీస్ కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీసీపీ (అడ్మిన్) ఎన్.శుభం ప్రకాష్, నిజామాబాద్, ఆర్మూర్, బోధన్, టాస్క్ ఫోర్స్ సిటిసి, ట్రాఫిక్, ఏ.ఆర్, హోంగార్డ్స్, ఐ.టి. ఏసిపిలు, సిఐలు, ఎస్హెచ్ఓలు , పి.ఎస్.ఓ లు తదితరులు పాల్గొన్నారు.

# రాంపూర్ చౌరస్తాలో రోడ్డు భద్రతకు పెద్దపీట..

**- ఆరు గేట్ల ఏర్పాటు**

**- వాహనాల వేగ నియంత్రణకు భారీ గేట్లు.....**

**- రాంపూర్ చౌరస్తాలో ఆరు గేట్ల ఏర్పాటు**

నంగునూరు మండలం ఆగస్టు 20 విజన్ ఆంధ్ర : జాతీయ రహదారులపై వాహనాల వేగాన్ని నియంత్రించడంలో భారీ గేట్లు ఎంతగానో దోహదపడతాయని సిద్దిపేట రూరల్ సీఐ విద్యాసాగర్ అన్నారు. ముఖ్యంగా జంక్షన్ రోడ్లు, అనుసంధాన రహదారులను గుర్తించడంతో పాటు వాహనదారులను అప్రమత్తం చేసేందుకు ఇవి ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు.

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం రాంపూర్ చౌరస్తాలో సిద్దిపేట హనుమకొండ జాతీయ రహదారిపై వాస్విక్ ఫౌండేషన్, జనగామ వారి సహకారంతో ఏర్పాటు చేసిన ఆరు భారీ గేట్లను రాజగోపాలపేట ఎస్సై వివేక్, స్థానిక సర్పంచ్ గోక మహిపాల్‌రెడ్డి, నాయకులు లింగంగౌడ్‌తో కలిసి సీఐ విద్యాసాగర్, ఎస్సై వివేక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ రాంపూర్ క్రాసింగ్ వద్ద ఇటీవల కాలంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో రహదారిపై ఏర్పాటు చేసిన భారీ గేట్లతో వాహనాల వేగం నియంత్రణలోకి వచ్చి ప్రమాదాల నివారణకు దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వాహనదారులు జంక్షన్ ప్రాంతాల్లో అప్రమత్తంగా వ్యవహరించి వేగాన్ని తగ్గించుకోవాలని సూచించారు.



అదేవిధంగా పోలీసుల బందోబస్తు, వాహనాల తనిఖీల సమయంలోనూ ఈ భారీ గేట్లు పోలీసులకు ఉపయోగకరంగా ఉంటాయని సీఐ విద్యాసాగర్ తెలిపారు. రహదారి భద్రత కోసం స్వచ్ఛంద సంస్థ ముందుకు వచ్చి ఇలాంటి సేవా కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు.

వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్ తన కుమారుడి జ్ఞాపకార్థం తన సంపాదనలో 33 శాతం నిధులను సేవా కార్యక్రమాలకు కేటాయించడం ప్రశంసనీయమని పోలీసు అధికారులు కొనియాడారు. రహదారి భద్రతతో పాటు ప్రజల సంక్షేమానికి ఫౌండేషన్ అందిస్తున్న సహకారానికి పోలీసు శాఖ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాంపూర్ ఉపసర్పంచ్ తిరుపతిగౌడ్, నాయకులు శ్రీనివాస గౌడ్, రాకేశ్ రెడ్డి, వార్డు సభ్యులు, పలువురు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యమా.. ఆకలిచావా?

**గుర్తుతెలియని యువకుడి అనుమానాస్పద మృతి**

**- రెండు, మూడు రోజులుగా అదే ప్రాంతంలో సంచారం..**

**- అస్వస్థతకు గురైన యువకుడికి 108 సేవలు**

పేట్ బషీరాబాద్, ఆగస్టు 20 (విజన్ ఆంధ్ర): పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కె.వి. రెడ్డి నగర్‌లో గుర్తుతెలియని యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన గురువారం ఉదయం వెలుగుచూసింది. సుమారు 25 నుంచి 30 ఏళ్ల వయస్సున్న యువకుడు మృతిచెంది ఉండటంతో స్థానికంగా కలకలం రేగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం ఉదయం 8 గంటల సమయంలో 100 నంబర్‌కు వచ్చిన ఫోన్‌కాల్‌తో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. యాంథమ్ విల్లాస్ కాంపౌండ్ వాల్ పక్కన, ఇంటి నంబర్ 5-185, కె.వి. రెడ్డి నగర్ ఎదురుగా ఓ వ్యక్తి పడి ఉన్నాడన్న సమాచారంతో అక్కడికి వెళ్లి పరిశీలించగా యువకుడు అప్పటికే మృతిచెంది ఉన్నట్లు గుర్తించారు. స్థానిక ఇంటి యజమాని ప్రేమ్‌రాజ్, జీహెచ్ఎంసీ సూపర్‌వైజర్ బాలకృష్ణలను పోలీసులు విచారించారు. మృతుడు గత రెండు, మూడు రోజులుగా అదే ప్రాంతంలో సంచరిస్తున్నట్లు వారు తెలిపారు. ఇటీవల అస్వస్థతకు గురై కిందపడిపోవడంతో స్థానికులు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించినట్లు చెప్పారు. అంబులెన్స్ సిబ్బంది వచ్చి యువకుడిని పరీక్షించగా కామెర్లు (జాండీస్) ఉన్నట్లు గుర్తించినట్లు స్థానికులు తెలిపారు. పరిస్థితి తగ్గుతుందని చెప్పి అంబులెన్స్ సిబ్బంది వెళ్లినట్లు పేర్కొన్నారు.



అయితే గురువారం ఉదయం చూసేసరికి యువకుడు మృతిచెంది కనిపించాడు. అనారోగ్యం కారణంగానో.. గత కొన్ని రోజులుగా సరైన ఆహారం అందకపోవడంతో ఆకలితోనో మృతి చెంది ఉండవచ్చని పోలీసులు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. అయితే మృతికి ఖచ్చితమైన కారణం పోస్టుమార్టం నివేదిక అనంతరం వెల్లడయ్యే అవకాశం ఉంది. మృతుడి వివరాలు తెలియాల్సి ఉంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# బొలెరో ఢీకొని సింగరేణి ఉద్యోగి మృతి

## మరో వ్యక్తికి తీవ్ర గాయాలు.. డ్రైవర్ పరారీ



బెల్లంపల్లి, ఆగస్టు 20 : బెల్లంపల్లి వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కన్నాల వద్ద పంచముఖి హనుమాన్ విగ్రహం సమీపంలో బుధవారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బొలెరో వాహనం బైక్‌ను ఢీకొనడంతో సింగరేణి ఉద్యోగి యడమనూరి సురేష్ (39) మృతి చెందగా, ఆయన స్నేహితుడు గట్లే చిరంజీవి తీవ్రంగా గాయపడ్డాడు.

1టౌన్ ఎస్‌హెచ్‌ఓ కె. శ్రీనివాసరావు తెలిపిన వివరాల ప్రకారం.. సురేష్, చిరంజీవి పల్సర్ బైక్‌పై కన్నాల నుంచి బెల్లంపల్లి వైపు వస్తుండగా, రెబ్బెన నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న బొలెరో వాహనం (టీఎస్ 20 టీ 1346) అతివేగంగా వచ్చి బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సురేష్‌కు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. చిరంజీవికి తీవ్ర గాయాలు కావడంతో కరీంనగర్‌లోని మెడికవర్ ఆసుపత్రికి తరలించారు.

ప్రమాదం అనంతరం బొలెరో డ్రైవర్ వాహనాన్ని అక్కడే వదిలి పరారయ్యాడు. మృతుడి తండ్రి యడమనూరి కొమురయ్య ఫిర్యాదు మేరకు వన్‌టౌన్ ఎస్‌హెచ్‌ఓ కె. శ్రీనివాసరావు కేసు నమోదు చేశారు. డ్రైవర్‌ను రెబ్బెన మండలానికి చెందిన మోర్లే మహేందర్‌గా పోలీసులు గుర్తించినట్లు తెలిపారు.

# కొర్వోల్ గ్రామంలో రూ. 4 కోట్లతో రోడ్డు పనులకు శ్రీకారం

## - సుల్తాన్‌పూర్--కొర్వోల్ బీటీ రోడ్డు, కాశీం షాపు నుంచి టవర్ వరకు సీసీ రోడ్డు పనులు ప్రారంభం

చౌటకూర్, ఆగస్టు 20 (విజన్ ఆంధ్ర): చౌటకూర్ మండల పరిధిలోని కొర్వోల్ గ్రామంలో సుమారు రూ. 4 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న రోడ్డు అభివృద్ధి పనులకు గురువారం శ్రీకారం చుట్టారు. హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్‌ఎండీఏ) ఆధ్వర్యంలో, రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సహకారంతో ఈ అభివృద్ధి పనులను చేపట్టారు. హైదరాబాద్ నగర భవిష్యత్తు, రాబోయే 20 ఏళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రీజినల్ రింగ్ రోడ్డు పరిసర ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోంది. ఇందులో భాగంగానే కొర్వోల్, సుల్తాన్‌పూర్ తదితర గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు ఈ రోడ్డు పనులను ప్రారంభించినట్లు స్థానిక నాయకులు తెలిపారు. ఈ అభివృద్ధి పనుల్లో భాగంగా:

సుల్తాన్‌పూర్ నుంచి కొర్వోల్ వరకు సుమారు 2.5 కిలోమీటర్ల మేర బీటీ రోడ్డు నిర్మాణం

కాశీం షాపు నుంచి టవర్ వరకు సుమారు అర కిలోమీటరు మేర సీసీ రోడ్డు నిర్మాణం

ఈ పనులు పూర్తయితే కొర్వోల్‌తో పాటు పరిసర గ్రామాల ప్రజలకు రాకపోకలు మరింత సులభతరం కానున్నాయి. ముఖ్యంగా వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్లకు తరలించే రైతులకు, నిత్యం ప్రయాణించే విద్యార్థులు, ఉద్యోగులు మరియు వాహనదారులకు ఎంతగానో ప్రయోజనం చేకూరనుంది. గ్రామ సర్పంచ్ సునీత ప్రవీణ్‌రెడ్డి, ఉపసర్పంచ్ ప్రవీణ్ అప్పల, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా





అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించిన మంత్రి దామోదర రాజనర్సింహకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని నాయకులు సంబంధిత కాంట్రాక్టర్లు, అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో సరాపల్లి రామచంద్రరెడ్డి, కొర్వోల్ మాజీ సర్పంచ్ నాగులపల్లి శ్రీహరి, చక్రియాల్ సర్పంచ్ అనుసుజ రాజశేఖర్, అంగడిపేట సర్పంచ్ గణేష్, ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి, కొర్వోల్ వార్డు సభ్యులు మన్నె అరుణ్‌కుమార్, జిల్లా మమత, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సార గోవర్ధన్ ముదిరాజ్ , గ్రామ పెద్దలు వట్టాకుల ప్రభురెడ్డి, మాజీ సర్పంచ్ కౌలగారి నరసింహారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ చందాపురం ముకుందం, సాయన్న, యాదిరెడ్డి, సార రాజ్‌కుమార్, సీతారాం వెంకటరెడ్డి, చక్రియాల్ శ్రీను, బస వెంకటేశం, చందాపురం రమేష్, చందాపురం అనిల్, బేగరి మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి మానిటరింగ్ కమిటీ సమావేశం గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్

మహబూబ్ నగర్ : షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన షెడ్యూల్ కులాల స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ (ఎస్‌డీఎఫ్) ప్రగతి పద్దు పై జిల్లా స్థాయి మానిటరింగ్ కమిటీ సమావేశం గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ పాల్గొని, వివిధ శాఖల ద్వారా షెడ్యూల్ కులాల లబ్ధిదారులకు అమలు చేస్తున్న పథకాలు, వాటి కింద ఖర్చు చేసిన నిధులు, లబ్ధిదారుల వివరాలపై జిల్లా అధికారులతో సమీక్షించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, షెడ్యూల్ కులాల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక పథకాలపై ప్రజలకు తగిన అవగాహన లేదని అన్నారు. ఆయా పథకాలపై విస్తృతంగా ప్రచారం నిర్వహించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ సమాచారం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సాధ్యమైనంత ఎక్కువ మంది షెడ్యూల్ కులాల లబ్ధిదారులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకునేలా అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు.

శాఖల వారీగా సమీక్ష నిర్వహించిన అదనపు కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ పరిధిలో అమలవుతున్న వివిధ పథకాల కింద ఎంతమంది షెడ్యూల్ కులాల లబ్ధిదారులు ప్రయోజనం పొందారో జిల్లా వైద్యాధికారిని అడిగి తెలుసుకున్నారు. జాతీయ ఆరోగ్య మిషన్ ద్వారా వ్యాధి నిర్మూలన కార్యక్రమాలు, టీబీ రోగులకు పోషకాహారం అందించడం తదితర కార్యక్రమాలపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు వివరాలు సమర్పించారు.

సంక్షేమ శాఖ అధికారులు మాట్లాడుతూ, వృద్ధాప్య, వితంతు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు తదితర సామాజిక భద్రతా పింఛన్ల ద్వారా ఎస్సీ లబ్ధిదారులకు అందుతున్న ప్రయోజనాలను వివరించారు. ఏప్రిల్ నుంచి జూలై 2026 వరకు వివిధ పథకాల కింద లబ్ధిదారులకు నిధులు అందించినట్లు తెలిపారు.

పాఠశాల విద్యాశాఖ ద్వారా మధ్యాహ్న భోజన పథకానికి కేటాయించిన నిధుల వినియోగం, లబ్ధి పొందుతున్న విద్యార్థుల వివరాలను అధికారులు వెల్లడించారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పథకం ద్వారా భోజనం అందిస్తున్నట్లు తెలిపారు. సమగ్ర శిక్ష, శానిటరీ కార్డులు తదితర కార్యక్రమాలకు సంబంధించిన నిధులు, పనుల పురోగతిపై కూడా వివరించారు.

ఉద్యానవన శాఖ అధికారులు నేషనల్ హార్టికల్చర్ మిషన్ కింద కేటాయించిన నిధులు, విత్తనాల పంపిణీ, రైతులకు అందించిన సహాయం గురించి వివరించారు. రైతు భరోసా పథకం కింద జిల్లాలోని ఎస్సీ రైతులకు అందుతున్న ప్రయోజనాలపై కూడా సమీక్ష జరిగింది.

మత్స్యశాఖ ద్వారా ఎస్సీ లబ్ధిదారులకు ద్విచక్ర, త్రిచక్ర, నాలుగు చక్రాల వాహనాల పంపిణీకి సంబంధించిన ప్రక్రియను అధికారులు వివరించారు. మత్స్య సహకార సంఘాల్లో సభ్యత్వం, డ్రైవింగ్ లైసెన్స్ వంటి అర్హతలు ఉన్నవారిని లబ్ధిదారులుగా గుర్తించినట్లు తెలిపారు.

పంచాయతీరాజ్ శాఖ ద్వారా ఎస్సీ ప్రాంతాల్లో చేపడుతున్న సీసీ రోడ్లు, పాఠశాల భవనాలు, ప్రహరీ గోడలు, కిచెన్ షెడ్లు, మరుగుదొడ్లు తదితర మౌలిక వసతుల పనులపై సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసి, నిధులను సకాలంలో వినియోగించాలని సూచించారు.

షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ద్వారా విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, ప్రీ-మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు, ఉన్నత విద్యకు ఆర్థిక సహాయం, లా గ్రాడ్యుయేట్లకు స్టైపెండ్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా పథకం, పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు, పోటీ పరీక్షలకు కోచింగ్ తదితర పథకాల అమలుపై అధికారులు వివరించారు.

లా గ్రాడ్యుయేట్లకు ప్రాక్టీస్ కోసం నెలవారీ ఆర్థిక సహాయం, పుస్తకాల కొనుగోలుకు సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా పథకం ద్వారా విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే అర్హులైన ఎస్సీ విద్యార్థులకు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు వివరించారు. పోటీ పరీక్షలకు ఐదు నెలలపాటు అందిస్తున్న కోచింగ్‌లో ఎస్సీ విద్యార్థులు కూడా పెద్ద సంఖ్యలో శిక్షణ పొందుతున్నట్లు తెలిపారు.

సామాజిక భద్రత, న్యాయ సహాయం కింద ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు అందిస్తున్న పరిహారం, అంతర్‌కుల వివాహాలకు అందిస్తున్న ప్రోత్సాహకాలు, ఇతర సంక్షేమ కార్యక్రమాలపై సమీక్షించారు. అట్రాసిటీ కేసుల్లో అర్హులైన బాధితులకు నిబంధనల ప్రకారం పరిహారం అందించాలని అధికారులు తెలిపారు.

పోస్ట్‌మెట్రిక్ స్కాలర్‌షిప్‌లకు సంబంధించి 2025--26 విద్యా సంవత్సరంలో నమోదైన దరఖాస్తులు, ఆన్‌లైన్‌లో ధ్రువీకరించిన దరఖాస్తులు, కళాశాల స్థాయిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల వివరాలను అధికారులు సమర్పించారు. 2026--27 విద్యా సంవత్సరానికి కూడా దరఖాస్తుల ప్రక్రియ కొనసాగుతున్నట్లు తెలిపారు. ప్రీ-మెట్రిక్ స్కాలర్‌షిప్‌లలో బయోమెట్రిక్ సమస్యల కారణంగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఎస్సీ స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ అనేది కేవలం ఒకే శాఖకు సంబంధించిన పథకం కాదని, వివిధ శాఖల ద్వారా అమలయ్యే పథకాల్లో ఎస్సీ వర్గాలకు కేటాయించిన నిధుల వినియోగాన్ని పర్యవేక్షించాల్సిన బాధ్యత అన్ని శాఖలపై ఉందని తెలిపారు. ఎస్సీ జనాభా అధికంగా ఉన్న ప్రాంతాలకు, అర్హులైన ఎస్సీ లబ్ధిదారులకు పథకాల ప్రయోజనాలు అందేలా మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

అన్ని శాఖల అధికారులు తమ శాఖలకు సంబంధించిన పథకాలు, వాటికి కేటాయించిన బడ్జెట్, ఇప్పటివరకు జరిగిన ఖర్చు, లబ్ధిదారుల సంఖ్య, పెండింగ్‌లో ఉన్న అంశాలపై స్పష్టమైన నివేదికలను సమర్పించాలని ఆదేశించారు. తదుపరి సమీక్ష సమావేశానికి ముందుగానే సంబంధిత వివరాలను సిద్ధం చేసుకోవాలని సూచించారు.

ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల మేరకు ఆయా శాఖలు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాలను వేగవంతం చేయాలని ఆయన సూచించారు. ఎస్‌డీఎఫ్ నిధుల వినియోగంలో పారదర్శకత పాటిస్తూ, అర్హులైన లబ్ధిదారులకు పథకాల ప్రయోజనాలు అందేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.

# రాజీవ్ గాంధీ సేవలు స్ఫూర్తిదాయకం

**కుత్బుల్లాపూర్‌లో ఘనంగా జయంతి వేడుకలు**

**నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్**



కుత్బుల్లాపూర్, ఆగస్టు 20 విజన్ ఆంధ్ర: నియోజకవర్గ పరిధిలోని గిరి నగర్ డివిజన్ ఇందిరాగాంధీ నగర్‌లో మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలను, యువతకు ప్రాధాన్యతనిస్తూ సాంకేతిక రంగంలో తీసుకొచ్చిన మార్పులను శ్రీశైలం గౌడ్ స్మరించుకున్నారు. దేశ అభివృద్ధికి రాజీవ్ గాంధీ చేసిన కృషి, ఆయన ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొని రాజీవ్ గాంధీకి ఘనంగా నివాళులర్పించారు.

## నూతన మండల కాంగ్రెస్ అధ్యక్షుడికి ఘన సన్మానం

జంగిడి శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు తెలిపిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, సర్పంచ్ గడ్డం క్రాంతి

మల్హర్, ఆగస్టు 20 విజన్ ఆంధ్ర : మల్హర్ రావు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నూతనంగా నియమితులైన ఎడ్లపల్లి సర్పంచ్ జంగిడి శ్రీనివాస్‌ను మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మరియు చిన్నతూండ్ల గ్రామ సర్పంచ్ గడ్డం క్రాంతి రణదేవ్ ఆధ్వర్యంలో గురువారం కొయ్యూరులో ఘనంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. మండల అధ్యక్షుడిగా జంగిడి శ్రీనివాస్ నియామకం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, ఆయన నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని గడ్డం క్రాంతి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొండంపేట సర్పంచ్ బెల్లంకొండ జోత్స్న సరీన్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేష్ రెడ్డి, రవి తదితరులు పాల్గొని నూతన అధ్యక్షుడికి అభినందనలు తెలిపారు.

## అష్ట గ్రామ సర్పంచ్ జన్మదిన సందర్భంగా రోగులకు పండ్ల పంపిణీ

ముథోల్, ఆగస్టు 20 (విజన్ ఆంధ్ర): ముథోల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో అష్ట గ్రామ సర్పంచ్ జన్మదినాన్ని పురస్కరించుకుని అభిమానులు, కార్యకర్తలు సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు బ్రెడ్, అరటి పండ్లను పంపిణీ చేశారు. అనంతరం రోగులను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. జన్మదిన వేడుకలను సేవా కార్యక్రమంగా నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ప్రజలకు సేవ చేయడమే నిజమైన సంతృప్తినిస్తుందని, ప్రత్యేక సందర్భాలను సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం ద్వారా సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టవచ్చని నిర్వాహకులు తెలిపారు. భవిష్యత్తులోనూ ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, సర్పంచ్ అభిమానులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



# పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని రోగాలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

## 14వ వార్డులో సఫాయి అప్నా భీమారి భగావో కార్యక్రమం

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఆగష్టు 20 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో మున్సిపల్ ఆధ్వర్యంలో 14 వ వార్డులో సఫాయి అప్నా భీమారీ భగావో అనే కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ దండి లక్ష్మి మున్సిపల్ కమిషనర్ టి. మల్లికార్జున గౌడ్ ప్రత్యేకముగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్పర్సన్, కమిషనర్,వైస్ చైర్ పర్సన్ చిత్తారి పద్మ మరియు కౌన్సిలర్లు ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు ఈ కార్యక్రమం గురించి ప్రజలకు అవగాహన చేశారు. అనంతరం చైర్ పర్సన్, కమిషనర్ మాట్లాడుతూ పట్టణ ప్రజలందరూ వ్యక్తిగత శుభ్రతను పాటించాలని, ఇంటి చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నిల్వ ఉన్న నీటిని ఎప్పటికప్పుడు తొలగించుకోవాలని, పాత టైర్లలో, కుండలలో రంజాన్లలో నీరు నిలవ లేకుండా చూసుకోవాలని, చేతులను పరిశుభ్రంగా కడుకోవాలని, డయేరియా,డెంగ్యూ మలేరియా, టైఫాయిడ్ రోగాలు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఇంటి పరిసరాలలో రైన్ వాటర్ హార్వెస్టింగ్ సిస్టమ్స్ ను ఏర్పాటు చేసుకోవాలని కోరారు. చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనానికి అందించాలని, ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని, స్వచ్ఛతను పాటించాలని



తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బురుగు లతకిష్టస్వామి, కొండ రజిత,పిల్లి తిరుపతి, బొలిశెట్టి రాజు, సావుల మంజుల,,పూదరి వరప్రసాద్, కేశవేని రమేష్, బొల్లి శ్రీనివాస్, వైద్యం కిరణ్ ప్రసాద్,గాదెపాక రవీందర్, బత్తుల స్వరూపరవీందర్ ,కో ఆప్షన్ సభ్యులు సరోజన,ఖాత గ్లోరినా ,ప్రజా ప్రతినిధులు ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ రవి కుమార్, జవాన్ సారయ్య, ప్రభాకర్,శ్రీకాంత్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# నంగునూరు ఎంపీడీవోగా శ్రీనివాస్ బాధ్యతల స్వీకరణ

నంగునూరు మండలం ఆగస్టు 20 విజన్ ఆంధ్ర నంగునూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా (ఎంపీడీవో) శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించారు. గతంలో పెద్దపల్లి మండల పరిషత్ సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహించిన ఆయన పదోన్నతిపై నంగునూరు ఎంపీడీవోగా నియమితులయ్యారు. గురువారం నంగునూరు మండల పరిషత్ కార్యాలయంలో అధికారికంగా బాధ్యతలు చేపట్టారు.

ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది శ్రీనివాస్‌కు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం సిబ్బందితో పరిచయం చేసుకున్న ఆయన మండలంలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, గ్రామాల సమస్యలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తామని శ్రీనివాస్ తెలిపారు. ప్రజలకు ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందేలా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం, మౌలిక వసతులు, ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని



పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. మండల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది సహకారం అవసరమని, అందరి సమన్వయంతో నంగునూరు మండలాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని శ్రీనివాస్ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, అధికారులు తదితరులు పాల్గొని నూతన ఎంపీడీవోకు శుభాకాంక్షలు తెలిపారు.

# శివారు ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యం

- **ప్రణాళికాబద్ధంగా మౌలిక వసతుల కల్పన**
- **కొంపల్లిని గ్రామపంచాయతీ నుంచి కార్పొరేషన్ స్థాయికి తీర్చిదిద్దాం**
- **12 ఏళ్లలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు**
- **అపర్ణ పామ్ మెడోస్, పామ్ గ్రోస్‌లో రోడ్ల నిర్మాణానికి ప్రణాళిక**
- **ప్రధాన రహదారితో పాటు అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం**
- **కొంపల్లి డివిజన్‌ను మరింత అభివృద్ధి చేస్తాం: ఎమ్మెల్యే కేపీ వివేకానంద్**



కొంపల్లి, ఆగస్టు 20 (విజన్ ఆంధ్ర): శివారు ప్రాంతాలను ప్రాధాన్యతా క్రమంలో, ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేస్తూ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పిస్తున్నామని బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ అన్నారు. గురువారం సీఎంసీ కొంపల్లి సర్కిల్ పరిధిలోని అపర్ణ పామ్ మెడోస్, అపర్ణ పామ్ గ్రోస్ ప్రాంతాల్లో ఆయన పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సమస్యలను పరిశీలించి, మౌలిక వసతుల అభివృద్ధిపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గతంలో గ్రామపంచాయతీ స్థాయిలో ఉన్న కొంపల్లిని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేస్తూ, ప్రాధాన్యత క్రమంలో మౌలిక వసతులు కల్పించామని తెలిపారు. నిరంతర అభివృద్ధి చర్యల ఫలితంగా కొంపల్లి నేడు కార్పొరేషన్ స్థాయికి ఎదిగిందన్నారు.

12 ఏళ్లలో కోట్లాది రూపాయల నిధులు

గత 12 ఏళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులను వెచ్చించి నగరంతో పాటు శివారు ప్రాంతాల్లోనూ అనేక అభివృద్ధి పనులు చేపట్టినట్లు వివేకానంద్ పేర్కొన్నారు. రానున్న రోజుల్లో కూడా కొంపల్లి డివిజన్‌లో అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేస్తామని చెప్పారు.

అపర్ణ ప్రాంతాల్లో రోడ్ల అభివృద్ధి

అపర్ణ పామ్ మెడోస్, అపర్ణ పామ్ గ్రోస్ ప్రాంతాల్లో ప్రధాన రహదారితో పాటు అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి ప్రాధాన్యతా క్రమంలో పనులు చేపట్టి, కొంపల్లి డివిజన్‌ను అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. పాదయాత్ర సందర్భంగా స్థానికులు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, వాటిని పరిష్కరించేందుకు సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈ విరాట్, టీపీవో వీణ, మాజీ మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, పాక్స్ డైరెక్టర్ రవీందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు సువర్ణ, ప్రవీణ్, వినోద్, చింతల దేవేందర్ యాదవ్, మహిళా అధ్యక్షురాలు సంగీత రెడ్డి, నాయకులు పూజారి లక్ష్మణ్ గౌడ్, వినోద్, ప్రవీణ్, షన్ను భాయ్ తదితరులు పాల్గొన్నారు.

## రూపా రెడ్డి మరణం విద్యా రంగానికి తీరని లోటు

**- సంతాప సభలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు సంపత్ రావు**

మల్హర్, ఆగస్టు 20 విజన్ ఆంధ్ర : నల్గొండ జిల్లా నాగార్జున స్కూల్ ప్రిన్సిపాల్ రూపా రెడ్డి అకాల మరణం విద్యా రంగానికి తీరని లోటని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలోని శ్రీ సాయివాణి విద్యానికేతన్ పాఠశాల కరస్పాండెంట్, ట్రస్మా జిల్లా జిల్లా అధ్యక్షులు వీరమనేని సంపత్ రావు పేర్కొన్నారు. రూపా రెడ్డి మృతికి సంతాపంగా శ్రీ సాయివాణి విద్యానికేతన్ పాఠశాలలో ఘనంగా సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వీరమనేని సంపత్ రావు, పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు కలిసి రూపా రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. విద్యా వ్యవస్థలో ఆమె చేసిన సేవలు ఎనలేనివని కొనియాడుతూ, తీవ్ర దుఃఖంలో ఉన్న వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని సంపత్ రావు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## నీటి సంరక్షణకు చేపట్టిన ఫాం పాండ్స్,ఆయిల్ ఫాం తోటలు పరిశీలించిన అదనపు కలెక్టర్

మహబూబ్ నగర్ : కౌకుంట్ల,సి.సి.కుంట మండలంలో నీటి సంరక్షణకు చేపట్టిన ఫాం పాండ్స్,ఆయిల్ ఫాం తోటలు పరిశీలించిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

కౌకుంట్ల మండలంలోని ముచ్చింతల గ్రామంలో గురువారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ వ్యవసాయ కుంటలు( , ఆయిల్ పామ్ తోటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ పరిశీలన సందర్భంగా, అదనపు కలెక్టర్ వ్యవసాయ కుంటల పురోగతి స్థితిగతులను సమీక్షించారు; అలాగే వాటి అమలు, వినియోగం మరియు నిర్వహణకు సంబంధించి సంబంధిత అధికారులతో చర్చించారు. ఆయన ఆయిల్ పామ్ తోటలను కూడా పరిశీలించి, రైతులు అనుసరిస్తున్న సాగు పద్ధతులను సమీక్షించారు.

నీటి సంరక్షణకు , రైతులకు సాగునీటి సదుపాయాలను మెరుగు పరచడానికి వ్యవసాయ కుంటల సమర్థవంతమైన వినియోగం యొక్క ప్రాముఖ్యతను అదనపు కలెక్టర్ నొక్కి చెప్పారు. ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించడానికి మరియు మెరుగైన ఉత్పాదకతను సాధించడానికి రైతులకు అవసరమైన సాంకేతిక మార్గదర్శకత్వం,మద్దతును అందించాలని ఆయన అధికారులకు సూచించారు. అనంతరం, అదనపు కలెక్టర్ సి.సి. కుంట మండలంలోని కురుమూర్తి గ్రామంలోని వ్యవసాయ కుంటలను పరిశీలించి, వాటి స్థితిగతులు మరియు వినియోగాన్ని సమీక్షించారు. వ్యవసాయ కుంటల సరైన నిర్వహణను నిర్ధారించాలని, ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పనులను నిశితంగా పర్యవేక్షించాలని,ఈ కార్యక్రమాల ప్రయోజనాలు రైతులకు అందేలా చూడాలని అదనపు కలెక్టర్ క్షేత్రస్థాయి అధికారులను ఆదేశించారు. ఆయనతో పాటు ఎం.పి.డి. ఓ మండల అధికారులు ఉన్నారు

## "రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం"

**- కాంగ్రెస్ నాయకులు**

మందమర్రి, ఆగస్టు 20 (విజన్ ఆంధ్ర) : భారత ఆరో ప్రధానమంత్రిగా రాజీవ్ గాంధీ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయం అంటూ రామకృష్ణాపూర్ పట్టణ కాంగ్రెస్ నాయకులు గుర్తు చేశారు. గురువారం ఆయన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక రాజీవ్ చౌక్ చౌరస్తాలోని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు పిన్నింటి రఘునాథ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు వోడ్నాల శ్రీనివాస్,మాజీ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు,మాజీ చైర్ పర్సన్ జంగం కళ,వార్డు కౌన్సిలర్లు పల్లె శ్రీదేవి,దాముక శిరీష,భీమ మల్లేష్,కూతురు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



## పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న అభ్యర్థులు విజయం సాధించాలంటే ప్రణాళికాబద్ధంగా చదువుతూ, నిర్దిష్ట లక్ష్యంతో ముందుకు సాగాలి

**-: జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ .**

భూపాలపల్లి జిల్లా ఆగస్టు 20 (విజన్ ఆంధ్ర ) జిల్లా కేంద్రంలోని గ్రంథాలయాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సందర్శించారు. ఈసందర్భంగాగ్రంథాలయంలోఅందుబాటులో ఉన్నపుస్తకాలు, పాఠకులకు కల్పిస్తున్న సౌకర్యాలు, డిజిటల్ లైబ్రరీ ఏర్పాట్లు, మౌలిక వసతులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులతో కలెక్టర్ ముఖాముఖిగా మాట్లాడారు. మీరు ఏయే ఉద్యోగాల సాధనకు పరీక్షలకు సన్నద్ధమవుతున్నారు, సన్నద్ధతకు అవసరమైన పుస్తకాలు, ఇతర సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. అభ్యర్థులకు అవసరమైన కాంపిటీటివ్ పుస్తకాలు అందుబాటులో ఉంచడంతో పాటు కంప్యూటర్స్ సదుపాయం, ఆర్‌ఓ వాటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రంథాలయాలను మరింత బలోపేతం చేసేందుకు, అవసరమైన నిధులు మంజూరుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. అభ్యర్థులు క్రమశిక్షణతో చదువుతూ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, నిరంతర సాధనతో పోటీ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించవచ్చని సూచించారు.

అనంతరం గ్రంథాలయ ప్రాంగణంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మొక్క నాటారు. పర్యావరణాన్ని



పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, అభ్యర్థులు సామాజిక బాధ్యత, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజబాబు, శిక్షణా డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, తహసీల్దార్ లక్ష్మీ రాజయ్య, గ్రంథాలయ కార్యదర్శి రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సన్న రకాల వరి రైతులకు ముఖ్య సమాచారం

**- సెప్టెంబర్ 10లోగా నమోదు**

**- తప్పనిసరి ఏవో ప్రభాకర్**

బెల్లంపల్లి ఆగస్టు 20 విజన్ ఆంధ్ర : సన్న రకాల వరి సాగు చేసే రైతులు ప్రభుత్వం గుర్తించిన ఏడు సన్న రకాల విత్తనాలను కొనుగోలు చేసిన అనంతరం 2026 సెప్టెంబర్ 10లోగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలి. నమోదు చేసుకున్న రైతులకు మాత్రమే క్వింటాలుకు రూ.500 బోనస్ వర్తిస్తుంది.

ప్రభుత్వం గుర్తించిన సన్న రకాల వరి విత్తనాల్లో తెలంగాణ సోనా, సాంబ మసూరి, కేఎన్ఎం 1638, హెచ్ఎంటీ సోనా, జై శ్రీరామ్, డబ్ల్యూజీఎల్ 44, కేఎన్ఎం 7715 ఉన్నాయి.

విత్తన డీలర్ల వద్ద నమోదు చేసుకునే రైతులు పట్టాదారు పాస్‌పుస్తకం, ఆధార్ కార్డు, విత్తన కొనుగోలు రసీదు తీసుకెళ్లాలి. సొంత విత్తనాలు, ఇతర రైతుల వద్ద నుంచి పొందిన విత్తనాలు, పరిశోధనా కేంద్రాలు లేదా అనుమతించబడిన ఇతర వనరుల నుంచి విత్తనాలు పొందిన రైతులు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద రైతు ధృవీకరణ పత్రం సమర్పించి నమోదు చేసుకోవాలి.

గడువు తేదీలోగా తప్పనిసరిగా నమోదు ప్రక్రియ పూర్తి చేసుకుని ప్రభుత్వం అందిస్తున్న బోనస్ ప్రయోజనాన్ని పొందాలని ఏవో చల్ల ప్రభాకర్, వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు సూచించారు..

## ప్రజలకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

**- ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఎమ్మెల్సీ నాగరకుంటా నవీన్ కుమార్ రెడ్డి**

**- కొత్తూరులో రుచి గ్రాండ్ హోటల్ ను ప్రారంభించిన ఎమ్మెల్సీ.**

నందిగామ,కొత్తూర్:ఆగస్టు 20(విజన్ ఆంధ్ర) :ప్రజలకు నాణ్యమైన ఆహారాన్ని అందించి మంచి పేరు సంపాదించాలని ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఎమ్మెల్సీ నాగరకుంటా నవీన్ కుమార్ రెడ్డి అన్నారు.రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కొత్తూరు మున్సిపాలిటీలోని పెంజర్ల రోడ్డులో గల కృష్ణవేణి స్కూల్ ఎదురుగా గురువారం నూతనంగా ఏర్పాటు చేసిన రుచి గ్రాండ్ హోటల్‌ను ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ యువతలో వ్యాపార దృక్పథం పెరగాలని, స్వయం ఉపాధి ద్వారా తమతో పాటు మరికొందరికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలన్నారు.నూతనంగా ప్రారంభమైన రుచి గ్రాండ్ హోటల్ యాజమాన్యం ప్రజలకు నాణ్యమైన ఆహారాన్ని అందిస్తూ మంచి పేరు సంపాదించాలని ఆకాంక్షించారు.రుచికరమైన వంటకాలతో పాటు ఆర్గానిక్ ఉత్పత్తులతో తయారు చేసే ఆహారాన్ని అందుబాటులో ఉంచాలన్నారు.ఈ కార్యక్రమంలో మాదారం నరసింహ గౌడ్,మాదారం కృష్ణ గౌడ్,చాంద్ పాషా,వెంకటేష్,శివాచారి తదితరులు పాల్గొన్నారు.

## మల్హర్ లో ఘనంగా రాజీవ్ గాంధీ 82వ జయంతి

**- మండల పార్టీ అధ్యక్షులు జంగిడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులు**

మల్హర్, ఆగస్టు 20 విజన్ ఆంధ్ర : మల్హర్ రావు మండలం కొయ్యూరులో భారత మాజీ ప్రధానమంత్రి, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ 82వ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జంగిడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. దేశ సాంకేతిక రంగానికి, యువతకు ఓటు హక్కు కల్పనకు రాజీవ్ గాంధీ చేసిన సేవలను నాయకులు కొనియాడారు.ఈ కార్యక్రమంలో మల్హర్ మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షురాలు కొండ రాజమ్మ, పిఏసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య, మల్హర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, చిన్న తూండ్ల సర్పంచ్ గద్దం క్రాంతి, వల్లెంకుంట సర్పంచ్ బొమ్మ రజిత రమేష్ రెడ్డి,



కొండంపేట సర్పంచ్ బెల్లంకొండ జోష్ణ సరీన్ రావు, ఇప్పలపల్లె సర్పంచ్ అబ్బినేని లింగస్వామి, మల్లారం సర్పంచ్ మేకల రాజయ్య పాల్గొన్నారు. అలాగే మార్కెట్ కమిటీ డైరెక్టర్ గద్దం పోచయ్య, వివిధ గ్రామాల ఉప సర్పంచులు, వార్డు మెంబర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ నాయకులు, మహిళా నాయకురాళ్లు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

# రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ



బైంసా : ఆగస్టు 20: (విజన్ ఆంధ్ర): భారతదేశ మాజీ ప్రధాని స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ జయంతి కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు గౌరవనీయులు శ్రీ వెడ్మ బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు మాజీ శాసనసభ్యులు శ్రీ జీ. విఠల్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు రాజీవ్ గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. రాజీవ్ గాంధీ దేశ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం విశేష కృషి చేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టడంతో పాటు సాంకేతిక రంగంలో ఎన్నో ఆధునిక మార్పులకు బాటలు వేశారని పేర్కొన్నారు. దేశ అభివృద్ధి, ప్రజల శ్రేయస్సే లక్ష్యంగా పనిచేసిన గొప్ప నాయకుడని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ ఎండీ ఫరూక్ అహ్మద్, మాజీ జెడ్పీటీసీ ఉత్తం భలేరావు, మాజీ ఎంపీటీసీ పోశెట్టి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మౌలాకాన్, ధర్మేందర్, రాము, ఖాలీద్ ఖాన్, మాజీ సర్పంచ్ సాయినాథ్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక భారత నిర్మాణానికి రాజీవ్ గాంధీ కృషి- ఎమ్మెల్యే కాలే యాదయ్య

చేవెళ్ల, ఆగస్టు 20 (విజన్ ఆంధ్ర) : మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ దేశ అభివృద్ధికి చేసిన సేవలు చిరస్మరణీయమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. గురువారం రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా చేవెళ్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే కాలే యాదయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతవెంకట్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాజీవ్ గాంధీ దేశ అభివృద్ధికి ఎన్నో గొప్ప సంస్కరణలు తీసుకువచ్చిన దార్శనిక నాయకుడని అన్నారు. దేశాన్ని ఆధునిక సాంకేతిక యుగం వైపు తీసుకెళ్లడంలో, సమాచార సాంకేతికతకు ప్రాధాన్యత కల్పించడంలో ఆయన కీలక పాత్ర పోషించారని తెలిపారు. యువతకు అవకాశాలు కల్పించడంతో పాటు విద్య, సాంకేతిక రంగాల అభివృద్ధికి ప్రోత్సాహం అందించారని పేర్కొన్నారు. ఆధునిక భారత నిర్మాణానికి రాజీవ్ గాంధీ బలమైన పునాదులు వేశారని అన్నారు. స్థానిక సంస్థల్లో యువత, మహిళలకు ప్రాతినిధ్యం పెరగాలనే ఆలోచనలకు ఆయన ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. దేశ ఐక్యత, సమగ్ర అభివృద్ధి కోసం రాజీవ్ గాంధీ చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దాలనే రాజీవ్ గాంధీ కలలను సాకారం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎమ్మెల్యే అన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ



దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాజీవ్ గాంధీ సేవలు, త్యాగాలు దేశ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని కాలే యాదయ్య తెలిపారు. కార్యక్రమంలో నాయకులు బండారి ఆగిరెడ్డి, దేవర వెంకట్ రెడ్డి, గోనె ప్రతాప్ రెడ్డి, రాము గౌడ్, గోపాల్ రెడ్డి, తలారం మాణిక్యం, బక్కరెడ్డి రవీందర్ రెడ్డి, ఖదీర్ హుస్సేన్, శ్రీనివాస్ గౌడ్, కరుణాకర్ రెడ్డి, సున్నపు వసంతం, మంగలి యాదగిరి, పడాల ప్రభాకర్, మద్దెల చింటూ, బేగరి శ్రీనివాస్, గుండాల రాములు, శంకర్, అబ్దుల్ గని, జహంగీర్, టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక భారత నిర్మాణానికి రాజీవ్ గాంధీ కృషి చిరస్మరణీయం

**- సాదుల పవన్ కుమార్**
**-మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్**



నంగునూరు: భారత మాజీ ప్రధాని, దివంగత భారతరత్న రాజీవ్ గాంధీ 82వ జయంతిని పురస్కరించుకుని నంగునూరు మండల కేంద్రంలో ఘనంగా నివాళులర్పించారు. ఏఎంసీ వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్, ఏఎంసీ డైరెక్టర్ ఎండీ ఇమ్రాన్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా సాదుల పవన్ కుమార్ మాట్లాడుతూ.. దేశ అభివృద్ధి, ఆధునిక భారత నిర్మాణం కోసం రాజీవ్ గాంధీ తీసుకున్న నిర్ణయాలు దేశ ప్రగతికి ఎంతో దోహదపడ్డాయని అన్నారు. నూతన సాంకేతికతను ప్రోత్సహిస్తూ భవిష్యత్ భారతదేశానికి బాటలు వేసిన దార్శనిక నాయకుడిగా రాజీవ్ గాంధీ చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. కేవలం 40 ఏళ్ల వయసులో ప్రధానమంత్రి బాధ్యతలు చేపట్టి దేశంలోనే అత్యంత పిన్న వయస్కుడైన ప్రధానమంత్రిగా రాజీవ్ గాంధీ రికార్డు సృష్టించారని గుర్తుచేశారు. యువతకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు దేశాన్ని ఆధునికీకరణ దిశగా తీసుకెళ్లేందుకు ఆయన అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నారని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా సాంకేతిక విప్లవం విస్తరిస్తున్న సమయంలో భారత్ కూడా ఆ మార్పులో ముందుండాలని రాజీవ్ గాంధీ ఆకాంక్షించారని చెప్పారు. ముఖ్యంగా కంప్యూటర్, టెలికమ్యూనికేషన్ రంగాలకు ఆయన ఇచ్చిన ప్రాధాన్యత దేశంలో సాంకేతిక విప్లవానికి బలమైన పునాది వేసిందన్నారు. సమాచార సాంకేతికతను గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు విస్తరించేందుకు ఆయన తీసుకున్న నిర్ణయాలు ఎంతో దూరదృష్టితో కూడుకున్నవని తెలిపారు.

ఆధునిక భారతదేశ నిర్మాణానికి రాజీవ్ గాంధీ చేసిన కృషిని ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని సాదుల పవన్ కుమార్ అన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే రాజీవ్ గాంధీకి అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ ఎండీ ఇమ్రాన్, గుట్టం రంగారెడ్డి, పాక్స్ డైరెక్టర్ వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు రవీంద్ర చారి, శివరాత్రి మైసయ్య, బీసీ సెల్ జిల్లా కోఆర్డినేటర్ బొల్లు సంజీవ్, సదానందం, బోజు రాములు, రాజు, మహేష్, భాను, సందీప్‌తో పాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొని రాజీవ్ గాంధీకి ఘనంగా నివాళులర్పించారు.

# జిజ్ఞాస రాష్ట్రస్థాయి కార్యక్రమంలో చేవెళ్ల విద్యార్థుల ప్రతిభ

చేవెళ్ల,ఆగస్టు 20 (విజన్ ఆంధ్ర): జిజ్ఞాస 2025--26 రాష్ట్రస్థాయి కార్యక్రమంలో చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటడం అభినందనీయమని కళాశాల ప్రిన్సిపాల్ గురువారం పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి వేదికపై విద్యార్థులు ప్రాజెక్టులు, సృజనాత్మక ఆలోచనలను ఆత్మవిశ్వాసంతో ప్రదర్శించారని తెలిపారు. విద్యార్థులకు మార్గదర్శకత్వం, ప్రోత్సాహం అందించిన రసాయన శాస్త్రం అసోసియేట్ ప్రొఫెసర్ డా. రఫియా సుల్తానాను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థుల కృషి, పరిశోధనా ఆసక్తి, పట్టుదలతో పాటు ఆమె మార్గదర్శకత్వం ఈ ప్రతిభకు కారణమన్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో పరిశోధనా దృక్పథం, సమస్య పరిష్కార నైపుణ్యాలు, నూతన ఆలోచనా శక్తిని పెంపొందిస్తాయని తెలిపారు. జిజ్ఞాస వంటి వేదికలు విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీసేందుకు దోహదపడతాయన్నారు. రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను వైస్ ప్రిన్సిపాల్, అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు. భవిష్యత్తులోనూ విద్యా, పరిశోధనా కార్యక్రమాల్లో పాల్గొని కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# గాజులరామారంలో డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం

**అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులపై క్షేత్రస్థాయి పరిశీలన**
**అధికారులతో కలిసి పాదయాత్ర చేపట్టిన శ్రీనివాస్ గౌడ్**

గాజులరామారం, ఆగస్టు 20 (విజన్ ఆంధ్ర): గాజులరామారం విలేజ్‌లోని ఓల్డ్ పోస్ట్ ఆఫీస్ రోడ్డు పరిధిలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ సౌకర్యం లేక స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు మేడ్చల్--మల్కాజ్‌గిరి డీసీసీ ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్ గురువారం క్షేత్రస్థాయిలో పర్యటించారు. స్థానికుల విజ్ఞప్తి మేరకు మున్సిపల్, జలమండలి అధికారులతో కలిసి ఆయా ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీల్లో నెలకొన్న డ్రైనేజీ సమస్యలను స్థానిక ప్రజలను అడిగి తెలుసుకున్నారు. మురుగునీటి సమస్యతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ప్రతిపాదిత అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులకు సంబంధించి అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో



అంచనాలు, ఎస్టిమేషన్లను పరిశీలించారు. ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించడమే లక్ష్యంగా పనులు చేపట్టాలని కూన శ్రీనివాస్ గౌడ్ అధికారులకు సూచించారు. అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులకు సంబంధించిన ప్రక్రియను వేగవంతం చేసి, పనులను త్వరితగతిన ప్రారంభించేలా అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించాలని అధికారులకు సూచించారు. స్థానికుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిస్తే మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడంతో పాటు పరిసరాల పరిశుభ్రత కూడా మెరుగుపడుతుందని కూన శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. ఈ పర్యటనలో జలమండలి డీజీఎం రవి, కాంగ్రెస్ నాయకులు ఇంద్రసేనారెడ్డి, బుచ్చిరెడ్డి, యాము సాగర్, ఈ. సురేష్, కే. బుషి, సంజీవరెడ్డి, సత్యనారాయణ, గోవర్ధన్‌రెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, శ్రీరాములు, యాదగిరి, దర్శన్‌రెడ్డి, యశ్వంత్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, వెంకటేష్‌గౌడ్, సుజిత్‌రెడ్డి, బుచ్చయ్యగౌడ్, చంద్రశేఖర్, ఆంజనేయులు, ఈ. వెంకటేష్, హరి, శ్రీశైలం, ప్రశాంత్, విద్యాసాగర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే స్థానిక జలమండలి, మున్సిపల్ అధికారులు, స్థానిక ప్రజలు, కాలనీవాసులు పాల్గొని డ్రైనేజీ సమస్యలపై వివరాలు వెల్లడించారు.

# నందిపాడులో నేను సైతం చేయూత కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు క్రీడా సామాగ్రి, ఉయ్యాలల పంపిణీ

**-ఎమ్మెల్యే జారే**

**- పాఠశాలలో క్రీడా సదుపాయాలను ప్రారంభించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ**

నందిపాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండల పరిధిలోని నందిపాడు గ్రామంలో నేను సైతం చేయూత కార్యక్రమంలో భాగంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రీడా సదుపాయాల పంపిణీ కార్యక్రమానికి గౌరవ ఎమ్మెల్యే శ్రీ జారే ఆదినారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నందిపాడు ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కోసం లయన్స్ క్లబ్ సౌజన్యంతో అందించిన గేమ్‌కిట్లతో పాటు ఉయ్యాలలు, జారుడు బల్లలు మరియు వివిధ రకాల ఆట వస్తువులను స్వయంగా తమ చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు. పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన క్రీడా వసతులను పరిశీలించి, ఆటపాటలు విద్యార్థుల శారీరక, మానసిక వికాసానికి ఎంతో దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు క్రీడా వసతులు,



మౌలిక సదుపాయాలు కల్పించడమే ధ్యేయమని, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం దాతలు, సేవా సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని ఎమ్మెల్యే గారు స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు మరియు గ్రామ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# దౌల్తాబాద్‌లో ఘనంగా స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

విజన్ ఆంధ్ర హత్నూర : హత్నూర మండల పరిధిలోని దౌల్తాబాద్ చౌరస్తాలో గురువారం నాడు స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి మెదక్ జిల్లాకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని వారు సూచించారు రాజీవ్ గాంధీ చేసిన సేవలు మరువలేని అనివారు గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో కోపరేటీ సొసైటీ చైర్మన్ దుర్గారెడ్డి దౌల్తాబాద్ మాజీ సర్పంచ్ వెంకటేశం హత్నూర మండల్ మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు రాజేందర్ కాంగ్రెస్ పార్టీరాష్ట్ర మైనార్టీ విభాగం కార్యదర్శి హకీమ్ గుండ్ల మా చిన్నూర్ సర్పంచ్ శ్రీహరి హత్నూర మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కృష్ణ రొయ్యపల్లి సర్పంచ్ పోచ గౌడ్ హత్నూర మాజీ సర్పంచ్ ఆకుల కిష్టయ్య కాసాల సర్పంచ్ వెంకటేశం బోర్పట్ల మాజీ ఉప సర్పంచ్ ఆంజనేయులు గౌడ్ మాజీ ఉపసర్పంచ్ నరసింహారెడ్డి మాజీ సర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులు యాద గౌడ్ నవీన్ మాజీ ఎంపిటిసిలు దౌల్తాబాద్ గ్రామపంచాయతీ సభ్యులు ఎండి గౌస్ పంచాయతీ సభ్యులు సాయి రవి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ

**19 ఆగస్ట్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**

అశ్వారావుపేట: తెలంగాణ వీరుడు, బడుగు బలహీన వర్గాల ఆత్మగౌరవానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా అశ్వారావుపేట పట్టణంలో గౌడ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సినీ హీరో సుమన్, అశ్వారావుపేట ఎం.ఎల్. ఏ జారే ఆదినారాయణ మాజీ ఎం.ఎల్.ఏ తాటి వెంకటేశ్వర్లు అశ్వారావుపేట సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరించి, పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా హీరో సుమన్ మాట్లాడుతూ.. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కేవలం ఒక వర్గానికే పరిమితమైన నాయకుడు కాదని, అణగారిన వర్గాల ఆత్మగౌరవం, హక్కుల కోసం పోరాడిన గొప్ప ప్రజా యోధుడని అన్నారు. నాటి సామాజిక, రాజకీయ పరిస్థితుల్లో ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ సామాన్య ప్రజలను ఏకం చేసి వారి హక్కుల కోసం పోరాడిన పాపన్న గౌడ్ ధైర్యం, సాహసం, పోరాట పటిమ నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవిత చరిత్రను, ఆయన పోరాట



స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని, ముఖ్యంగా యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని తాటి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. సమాజంలో అణగారిన వర్గాలకు ఆత్మవిశ్వాసాన్ని కల్పించడంలో పాపన్న గౌడ్ పోరాటానికి ప్రత్యేక స్థానం ఉందన్నారు. ఆయన చూపిన ఆత్మగౌరవం, ధైర్యం, సమాజం కోసం పోరాడే తత్వాన్ని భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు.

అశ్వారావుపేట పట్టణంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని సుమన్ అన్నారు. ఈ విగ్రహం పాపన్న గౌడ్ చరిత్రను, ఆయన పోరాట స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు గుర్తుచేసే గొప్ప స్మారక చిహ్నంగా నిలుస్తుందని పేర్కొన్నారు. పాపన్న గౌడ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు గౌడ సమాజంతో పాటు అన్ని బడుగు బలహీన వర్గాలు ఐక్యంగా పనిచేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, గౌడ కులస్తులు, బీఆర్ఎస్ నాయకులు కాసాని పద్మ, చంద్రమోహన్, స్థానిక కౌన్సిలర్ డా. భూక్యా ఉదయ జ్యోతి, ప్రసాద్, జుజ్జురపు శ్రీరామ్మూర్తి, మాజీ టౌన్ ప్రెసిడెంట్ సంపూర్ణ, మోటూరి మోహన్, వీరాజు, శివ, ఉమేష్, గోవింద్ గౌడ్, గాదెగోని వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి గౌడ సంఘాల ప్రతినిధులు,, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన సేవలను, పోరాటాలను స్మరించుకున్నారు. జై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ నినాదాలతో కార్యక్రమ ప్రాంగణం మార్మోగింది.

# మురుగునీటిలో పద్మానగర్

**-రోడ్లపై పొంగిపొర్లుతున్న భూగర్భ డ్రైనేజీ**

**-రావుస్ స్కూల్ గల్లీలో విద్యార్థులకు నరకయాతన**

**- వాహనాలు వెళ్తే పిల్లలపై మురుగునీటి చిందులు**

**-రింగ్‌రోడ్డు--సాయిబాబానగర్ ప్రధాన రహదారిపైనా ఇదే దుస్థితి**

**- దుర్వాసనతో ఉక్కిరిబిక్కిరి.. దోమల బెడదతో బెంబేలెత్తుతున్న ప్రజలు**

**-అధికారులు స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలన్న స్థానిక డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు, కాలనీ ప్రెసిడెంట్ దేవరకొండ శ్రీనివాస్**

కుత్బుల్లాపూర్, ఆగస్టు 20 (విజన్ ఆంధ్ర): జీడిమెట్ల సర్కిల్ పరిధిలోని పద్మానగర్ ఫేస్--2లో భూగర్భ డ్రైనేజీ సమస్య తీవ్రరూపం దాల్చింది. డ్రైనేజీ నీరు రోడ్లపైకి పొంగిపొర్లడంతో స్థానికులు, వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా రావుస్ స్కూల్ గల్లీలో పరిస్థితి దారుణంగా మారడంతో విద్యార్థులు మురుగునీటి మధ్యలోనే రాకపోకలు సాగించాల్సిన దుస్థితి నెలకొంది.

విద్యార్థులపై మురుగునీటి చిందులు

స్కూల్‌కు వెళ్లే విద్యార్థులు రోడ్డుపై నిలిచిన మురుగునీటిని తప్పించుకుంటూ వెళ్లాల్సి వస్తోంది. అదే సమయంలో వాహనాలు ఆ నీటిలో నుంచి వెళ్లడంతో మురుగునీరు విద్యార్థులు, పాదచారులపై చిమ్ముతున్న ఘటనలు పలుమార్లు చోటుచేసుకున్నాయని స్థానికులు చెబుతున్నారు. దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ప్రధాన రహదారిపైనా ఇదే దుస్థితి

పద్మానగర్ ఫేస్--2 రింగ్ రోడ్డు నుంచి సాయిబాబానగర్‌కు వెళ్లే ప్రధాన రహదారిపైనా భూగర్భ డ్రైనేజీ నిత్యం పొంగిపొర్లుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. మురుగునీరు రోడ్డుపై నిలిచిపోవడంతో వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

దుర్వాసన.. దోమల బెడద

మురుగునీరు రోజుల తరబడి నిలిచిపోవడంతో పరిసర ప్రాంతాల్లో దుర్వాసన వ్యాపిస్తోంది. దోమలు విపరీతంగా పెరగడంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. అపరిశుభ్ర వాతావరణం కారణంగా ప్రజలు, ముఖ్యంగా చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు వాపోతున్నారు.

అధికారులకు ఫిర్యాదులు.. సమస్య మాత్రం అలాగే

ఈ సమస్యను పద్మానగర్ ఫేస్--2 సంక్షేమ సంఘం సభ్యులు పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ శాశ్వత పరిష్కారం లభించలేదని చెబుతున్నారు. తాత్కాలికంగా చర్యలు చేపట్టినా కొద్దిరోజులకే మళ్లీ మురుగునీరు రోడ్లపైకి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

"శాశ్వత పరిష్కారం చూపాలి"

స్థానిక డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, స్థానిక కాలనీ ప్రెసిడెంట్ దేవరకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ, పద్మానగర్ ఫేస్--2లో భూగర్భ డ్రైనేజీ సమస్య చాలాకాలంగా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోందన్నారు. ముఖ్యంగా పాఠశాల విద్యార్థులు రాకపోకలు సాగించే ప్రాంతాల్లో మురుగునీరు నిలిచిపోవడం ఆందోళనకరమన్నారు. అధికారులు కేవలం తాత్కాలిక చర్యలతో సరిపెట్టకుండా సమస్యకు మూల కారణాన్ని గుర్తించి డ్రైనేజీ వ్యవస్థను పూర్తిస్థాయిలో పరిశీలించాలని కోరారు. రింగ్‌రోడ్డు నుంచి సాయిబాబానగర్ వెళ్లే ప్రధాన రహదారిపైనా ఇదే పరిస్థితి నెలకొనడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని శ్రీనివాస్ పేర్కొన్నారు. సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి అవసరమైన మరమ్మతులు చేపట్టి, మురుగునీరు రోడ్లపైకి రాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని ఆయన డిమాండ్ చేశారు.

ఇకనైనా అధికారులు స్పందించాలి

పద్మానగర్ ఫేస్--2 ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సంబంధిత శాఖల అధికారులు వెంటనే స్పందించాలని స్థానికులు కోరుతున్నారు. డ్రైనేజీ లైన్లను పరిశీలించి, ఎక్కడ సమస్య ఉందో గుర్తించి పూర్తిస్థాయిలో మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రజల ఆరోగ్యం, విద్యార్థుల భద్రతను దృష్టిలో పెట్టుకుని ఇకనైనా అధికారులు చొరవ తీసుకుని సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు.

# కేటీకే-1 ఇంక్లైన్‌లో కార్మికుడి మృతి

– అత్యవసర వైద్య సేవలపై సమగ్ర విచారణ చేయాలి

-వెలబోయిన సుజంధర్ సింగరేణి కోల్ మెన్స్ కార్మిక సంఘ్ (బి ఎం ఎస్) వైస్ ప్రెసిడెంట్ భూపాలపల్లి



భూపాలపల్లి జిల్లా అగస్టు 20 (విజన్ ఆంధ్ర) : భూపాలపల్లి ఏరియాలోని కేటీకే--1 ఇంక్లైన్‌లో సింగరేణి కార్మికుడు అకస్మాత్తుగా అస్వస్థతకు గురై మృతి చెందడం తీవ్రంగా బాధాకరం. కార్మికుడు ప్రాణాపాయ స్థితిలో ఉన్న సమయంలో అత్యవసర వైద్య సేవలు, సిపిఆర్ వంటి ప్రాణరక్షణ చర్యలు ఎంత త్వరగా అందించబడ్డాయనే అంశంపై సమగ్ర విచారణ జరపాలి. అత్యవసర సమయంలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉన్నారా? అంబులెన్స్ ఎంత సమయంలో చేరుకుంది. అవసరమైన అత్యవసర వైద్య పరికరాలు అందుబాటులో ఉన్నాయా? అనే అంశాలను అధికారులు పరిశీలించాలి.

ఈ ఘటనపై సమగ్ర వైద్య విచారణ కమిటీ ఏర్పాటు చేసి, వాస్తవాలను కార్మికులకు తెలియజేయాలి. ప్రతి గనిలో 24 గంటలు పనిచేసే అత్యవసర వైద్య సేవలను అందుబాటులో ఉంచాలి. ప్రతి షిఫ్టులో సిపిఆర్ చేసే శిక్షణ పొందిన సిబ్బంది ఉండేలా చర్యలు తీసుకోవాలి. గనులు, ఆసుపత్రులు, డిస్పెన్సరీలలో అవసరమైన అత్యవసర వైద్య పరికరాలు, ఆక్సిజన్, ఈసీజీ మరియు ఏఈడి వంటి ప్రాణరక్షణ పరికరాలు అందుబాటులో ఉంచాలి. ప్రతి కార్మికుడికి క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, గుండె సంబంధిత ప్రమాదాలను ముందుగానే గుర్తించే విధానం ఏర్పాటు చేయాలి. కార్మికులు, సూపర్‌వైజర్లు మరియు సంబంధిత సిబ్బందికి సిపిఆర్, ప్రథమ చికిత్సపై ప్రత్యేక శిక్షణ ఇవ్వాలి. అత్యవసర పరిస్థితుల్లో "గోల్డెన్ మినిట్స్"లో వైద్యం అందేలా ప్రత్యేక ఎమర్జెన్సీ రెస్పాన్స్ ప్రోటోకాల్ ఏర్పాటు చేయాలి. కార్మికుడి ప్రాణం అత్యంత విలువైనది – వైద్య సేవల్లో ఎలాంటి నిర్లక్ష్యానికి అవకాశం ఉండకూడదు. భవిష్యత్తులో ఇలాంటి విషాద ఘటనలు పునరావృతం కాకుండా సింగరేణి యాజమాన్యం తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

# నిరుపేద కుటుంబానికి మాజీ మంత్రి హరీష్‌రావు ఆర్థిక సాయం

నంగునూరు మండలం ఆగస్టు 20 విజన్ ఆంధ్ర : మండల కేంద్రానికి చెందిన నిరుపేద కుటుంబానికి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు అండగా నిలిచారు. గ్రామానికి చెందిన దండు నర్సయ్య బ్రెయిన్ స్ట్రోక్‌తో మృతి చెందడంతో, ఆయన కుటుంబ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని దహన సంస్కారాల నిమిత్తం రూ.5 వేల ఆర్థిక సాయం అందించారు. నర్సయ్య మృతి విషయాన్ని సొసైటీ చైర్మన్ కోల రమేష్ గౌడ్ ఎమ్మెల్యే హరీష్ రావు దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఎమ్మెల్యే ఆదేశాల మేరకు బాధిత కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ సర్పంచ్ సానాదుల బాల పోచయ్య, కోల మహేందర్ గౌడ్, నల్ల పోచమ్మ దేవస్థానం చైర్మన్, ఉప సర్పంచ్ కోల శ్రీధర్ గౌడ్, కోల సతీష్ గౌడ్, దేవులపల్లి కనకయ్య, బడే రాజయ్య, వార్డు మెంబర్ ఆరె శ్రీనివాస్, దండు ఆంజనేయులు, జెల్ల మహేందర్, రాగుల మల్లేశం, బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఉల్లి మల్లయ్య, బిఆర్ఎస్వీ నాయకులు దాసరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరాగాంధీనగర్‌లో అభివృద్ధికి కొత్త బాట

## రూ.48 లక్షలతో అంతర్గత సీసీ రోడ్లకు శంకుస్థాపన

## నియోజకవర్గమంతా సీసీ రోడ్ల నిర్మాణమే లక్ష్యం: కూన శ్రీశైలం గౌడ్



జగద్గిరిగుట్ట, ఆగస్టు 20 (విజన్ ఆంధ్ర): గిరినగర్ డివిజన్ పరిధిలోని ఇందిరాగాంధీనగర్‌లో మౌలిక వసతుల అభివృద్ధికి మరో ముందడుగు పడింది. స్థానికంగా రూ.48 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. దీంతో ఎన్నాళ్లుగానో రోడ్ల సమస్యతో ఇబ్బందులు పడుతున్న స్థానికులకు ఊరట కలగనుంది. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ పెద్దఎత్తున అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం నియోజకవర్గవ్యాప్తంగా ఇప్పటివరకు సుమారు రూ.30 కోట్ల వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు నిర్వహించినట్లు తెలిపారు.

### ప్రతి కాలనీలో మెరుగైన రహదారులు

నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యం కల్పించడమే లక్ష్యంగా భవిష్యత్తులో పూర్తిస్థాయిలో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టేందుకు కృషి చేస్తానని కూన శ్రీశైలం గౌడ్ హామీ ఇచ్చారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.

### కమ్యూనిటీ హాల్ పూర్తి చేస్తాం

ఇందిరాగాంధీనగర్‌లో చాలా ఏళ్లుగా అర్ధాంతరంగా నిలిచిపోయిన కమ్యూనిటీ హాల్ నిర్మాణాన్ని కూడా పూర్తి చేసేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. స్థానిక ప్రజలకు ఉపయోగపడేలా పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను దశలవారీగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ అభివృద్ధి పనులకు సహకరిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్‌బాబు, సీ.ఎం.సీ. కమిషనర్ సృజన, ఐఏఎస్‌లకు కూన శ్రీశైలం గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు జైరామ్, ఆరవ వెంకటరమణ, గోపాల్ యాదవ్, శంకర్ గౌడ్, రఫీక్, నవాజ్, మోతే శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ రావు, చోటు, రిజ్వాన్, మోహన్ గౌడ్, నర్సింగ్ రావు, బలరాం, షకీల్, కృష్ణ, నాగేష్ యాదవ్, శ్రీధర్ యాదవ్, ఆకా ఖాన్, సంతోష్ భట్, గోపి యాదవ్, యాదయ్య, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక భారత నిర్మాణంలో రాజీవ్ గాంధీది కీలకపాత్ర

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నందు నాయక్



జన్నారం, ఆగస్టు 20 (విజన్ ఆంధ్ర) : ఆధునిక భా రత నిర్మాణంలో రాజీవ్ గాంధీ కీలకపాత్ర పోషిం చారని కాంగ్రెస్ పార్టీ జన్నారం మండల అధ్యక్షులు అజ్మీరా నందు నాయక్ అన్నారు. భారతదేశ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకు ని గురువారం రోజున కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని పార్టీ కార్యాల యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించా రు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు అజ్మీరా నందు నాయక్ తో పాటు పలువురు నాయకులు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ని వాళులర్పించారు. అనంతరం నందు నాయక్ మా ట్లాడుతూ 40 సంవత్సరాల వయస్సులో రాజీవ్ గాంధీ ప్రధాన మంత్రి బాధ్యతలు చేపట్టి పరిపాల నలో ఆధునికతకు పెద్దపీట వేస్తూ కంప్యూటర్, టె లికమ్యూనికేషన్ రంగాల అభివృద్ధికి ప్రోత్సాహం అందించడం తోపాటు విద్య, శాస్త్ర సాంకేతిక రంగా ల్లో కొత్త ఆలోచనలకు ప్రాధాన్యం ఇచ్చారని అన్నా రు. దేశ భవిష్యత్తు యువత చేతుల్లో వుందని వి శ్వసించిన ఆయన ఓటు హక్కు వయస్సును 21 సంవత్సరాల నుండి 18 సంవత్సరాలకు తగ్గించి యువతకు ఓటు హక్కు కల్పించారని ఆయనను ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షులు మంద రాజేష్, ప్రధాన కార్య దర్శి మేకల మాణిక్యం,జిల్లా ప్రధాన కార్యదర్శులు ఇస్సాక్, ముజాఫర్,జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మో హన్ రెడ్డి, ఎస్సి సెల్ అధ్యక్షులు మామిడిపెల్లి ఇం దయ్య, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు కు దిరే వెంకన్న, సీనియర్ నాయకులు మచ్చ శంకర య్య,ముత్యం సతీష్, సుధాకర్ నాయక్, దూమల్ల రమేష్,షాకిర్, అరే శిరీష్,నర్సింగ్ రావు,బందారి స్వామి, గోవిందర్, భాస్కర్,ధర్మ నాయక్,దూమల్ల ప్రవీణ్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి గణేష్ ,తదితరులు పాల్గొన్నారు.

# భారతావనికి సాంకేతిక దిశా నిర్దేశం చేసిన మహోన్నత వ్యక్తి రాజీవ్ గాంధీ

- రంగారెడ్డి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు కొమ్ము కృష్ణ
- నందిగామలో ఘనంగా మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జయంతి
- నివాళులర్పించిన ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ నాయకులు,ప్రముఖులు

నందిగామ:ఆగస్టు 20(విజన్ ఆంధ్ర న్యూస్); భారతావనికి సాంకేతిక దిశా నిర్దేశం చేసిన మహోన్నత వ్యక్తి భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ అని రంగారెడ్డి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు,నందిగామ స్థానిక సర్పంచ్ కొమ్ము కృష్ణ అన్నారు. ఆధునిక భారత రూపశిల్పి,ఐటి విప్లవ మార్గదర్శి,భారతరత్న,భారత మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకొని గురువారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం నందిగామ మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు, స్థానిక సర్పంచ్ కొమ్ము కృష్ణ ముఖ్యఅతిథిగా హాజరై స్థానిక నాయకులతో కలిసి రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికి సాంకేతిక రంగాన్ని తీసుకురావడమే కాకుండా కంప్యూటర్ ను పరిచయం చేసిన ఏకైక వ్యక్తి రాజీవ్ గాంధీ అన్నారు. అంతేకాకుండా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలను అందుబాటులోకి తీసుకువచ్చారని తెలిపారు. రాజకీయాలకు వచ్చి ప్రధానమంత్రిగా అనతి కాలంలోనే సాంకేతిక విప్లవం తెచ్చి దేశానికి కొత్త దిశను చూపించాడని కొనియాడారు. రాజీవ్ గాంధీ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సారా వెంకటేష్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దేపల్లి కుమారస్వామి గౌడ్, మాజీ ఎంపీటీసీ చంద్రపాల్ రెడ్డి,చాకలిదానిగుట్ట తండా మాజీ సర్పంచ్ జటావత్ రాజు నాయక్, నందిగామ పిఏసీఎస్ చైర్మన్ కుందారపు వెంకట్ రెడ్డి,వార్డు సభ్యులు అగ్గి ప్రసాద్ గౌడ్,శివగళ్ల ప్రవీణ్,శివగళ్ల సురేష్,బొమ్మగల నర్సింహ,పట్నం కృష్ణ యాదవ్,షాద్ నగర్ ఏఎంసీ డైరెక్టర్ చాకలి నర్సింలు,మాజీ ఏఎంసీ డైరెక్టర్ విస్లావత్ గోపాల్, నందిగామ పిఏసీఎస్ డైరెక్టర్ లు అగ్గి అంజయ్య గౌడ్,మెగావత్ రవి నాయక్,కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు కేశమోని రామచంద్రి,నాయకులు బంట్రవు జంగయ్య గౌడ్,బి.కృష్ణ యాదవ్,పిట్టల రాములు,అగ్గి సురేష్ గౌడ్,చించేటి శివకుమార్ గౌడ్,నరేందర్ రెడ్డి,అభిరామ్,ఎర్రగారి రమేష్, వబ్బతి కరుణాకర్,రహమత్ అలీ తదితరులు ఉన్నారు.

## పాఠశాల యూనిఫాం కుట్టు కేంద్రాలను పరిశీలించిన ఎంఈఓ అనురాధ

చౌటకూర్, ఆగస్టు 20 ( విజన్ ఆంధ్ర): సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అందించే యూనిఫాంల కుట్టు పనుల పురోగతిని ఎంఈఓ అనురాధ పరిశీలించారు. స్థానికంగా యూనిఫాంలు కుడుతున్న ఏజెన్సీలను సందర్శించిన ఆమె, కుట్టు ప్రక్రియను పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులకు అందించే దుస్తులు పూర్తి నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని స్పష్టం చేశారు. సరైన కొలతలు, వస్త్ర నాణ్యత పాటించడంతో పాటు కుట్టు పనుల్లో ఎలాంటి లోపాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ జాప్యం చేయకుండా, నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేసి విద్యార్థులకు సకాలంలో యూనిఫాంలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, నిర్దేశిత సమయంలోగా యూనిఫాం కుట్టు పనులను పూర్తి చేసి అందజేస్తామని ఏజెన్సీ నిర్వాహకులు ఈ సందర్భంగా ఎంఈఓకు తెలిపారు.

## పంటల వైవిధ్యీకరణ ఆరుతడి పంటల సాగు పై రైతులకు అవగాహన

### -మండల వ్యవసాయ శాఖ అధికారి నవీన్

వెంకటాపురం ఆగస్టు 20( విజన్ ఆంధ్ర) : ములుగు జిల్లా, వెంకటాపురం మండల పరిధిలోని పాత్రాపురం రైతు వేదికలో పంటల వైవిధ్యీకరణ -ఆరుతడి పంటల సాగు అనే అంశం మీద గురువారం మండల వ్యవసాయ అధికారి రైతులతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి నవీన్ మాట్లాడుతూ ప్రస్తుతం నెలకొన్న ఎలినీనో - వర్షాభావ పరిస్థితులు దృష్ట్యా రైతులు సాంప్రదాయ పంటలైన వరి,మొక్కజొన్న బదులుగా పెసర, మినుము, అలసందలు, కూరగాయలు వంటి ఆరుతడి పంటలు సాగు చేయాల్సిందిగా రైతులకు సూచించారు. సాంప్రదాయ పంటలతో పోలిస్తే వీటిని తక్కువ నీటితో పండించవచ్చని అవగాహన కల్పించారు. ప్రభుత్వం సూచించిన ఏదు సన్నవరి రకాలు సాగు చేసిన రైతులు ఎవరైనా ఉంటే బోనస్ కోసం డీలర్ల దగ్గర తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని లేకపోతే ప్రభుత్వం అందించే 500 రూపాయల బోనస్ పొందలేరని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మండల రైతులు, విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

## గోపాల గోపి మృతి సీపీఐ, ఏఐటీయూసీకి తీరని లోటు

భూపాలపల్లి జిల్లా ఆగస్టు 20 (విజన్ ఆంధ్ర ) కేటికే 1వ గనిలో పని చేస్తూ బుధవారం అర్ధరాత్రి 1:00 గంటల సమయంలో మైన్‌లో విధులు నిర్వహిస్తుండగా గోపాల గోపి గుండెపోటుతో మృతి చెందడం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని సీపీఐ పట్టణ కార్యదర్శి సోతుకు. ప్రవీణ్ కుమార్ అన్నారు. కామ్రేడ్ గోపాల గోపి గారి మరణం సీపీఐ పార్టీకి, ఏఐటీయూసీకి, సింగరేణి కార్మిక లోకానికి తీరని లోటని పేర్కొన్నారు.
సిపిఐ శాఖ కార్యదర్శిగా, సింగరేణి ఏఐటీయూసీ నాయకులుగా అనేక కార్యక్రమాలు ముందుండి నడిపి తనకంటూ ప్రత్యేక గుర్తింపు సొంతం చేసుకున్న వ్యక్తి అని అన్నారు.
కార్మికుల హక్కుల కోసం, పార్టీ అభివృద్ధి కోసం ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. వారి పార్థివదేహానికి ఎర్రజెండా కప్పి, పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి జోహార్లు తెలిపారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, సీపీఐ పార్టీ పక్షాన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో చనిపోయిన గోపాల గోపి కి సింగరేణి యాజమాన్యం కోటి రూపాయల నష్టపరిహారం చెల్లించాల్సిందిగా డిమాండ్
ఈ కార్యక్రమంలో సిపిఐ, ఏఐటీయూసీ బ్రాంచి, జిల్లా నాయకులు నూకల చంద్రమౌళి, ఎండి ఆసిఫ్ పాషా, తాళ్ల పోశం, నేరెళ్ల జోసెఫ్, హైమద్, జెండాల కొమురయ్య,బాబురావు, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# 'శక్తి స్కీమ్'కు వ్యతిరేకంగా పాలిటెక్నిక్ విద్యార్థుల ఆందోళన

**- మా డిప్లొమా.. మా ఐడెంటిటీ.. మాకు న్యాయం కావాలి" అంటూ నిరసన**

**- గురువారం నాటికి నాలుగో రోజుకు పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు శాంతియుతంగా నిరసన**



చౌటకూర్, ఆగస్టు 20 (విజన్ ఆంధ్ర): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన 'శక్తి స్కీమ్', జీవో నంబర్ 97ను వ్యతిరేకిస్తూ సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండల పరిధిలోని శివంపేట (హెన్నాపూర్--జోగిపేట) ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు చేపట్టిన నిరసన గురువారం నాటికి నాలుగో రోజుకు చేరుకుంది. పాలిటెక్నిక్, ఐటీఐ తదితర వృత్తి విద్యా సంస్థలను యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకురావడాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థులు తరగతులను బహిష్కరించారు. కళాశాల ప్రధాన ద్వారం ఎదుట బైఠాయించి ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు.
డిప్లొమా గుర్తింపుపై విద్యార్థుల ఆందోళన నూతన విధానం వల్ల పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సుల ప్రత్యేక గుర్తింపు కోల్పోయే ప్రమాదం ఉందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. డిప్లొమా పూర్తి చేసిన వారికి లభించే ఉన్నత విద్యా అవకాశాలు, ముఖ్యంగా ఈసెట్ (ఐఐఐఐ) ద్వారా బీటెక్‌లో లేటరల్ ఎంట్రీ ప్రవేశాలపై తీవ్ర ప్రభావం పడుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం విద్యార్థులు, విద్యావేత్తలు, విద్యార్థి సంఘాలతో సంప్రదింపులు జరిపిన తర్వాతే తుది నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. జాతీయ రహదారిపై రాస్తారోకోకు యత్నం ఆందోళనలో భాగంగా విద్యార్థులు సంగారెడ్డి-నాందేడ్-అకోలా (ఎన్‌హెచ్-161) జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించేందుకు యత్నించారు. ఈ క్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సూర్యనారాయణ విద్యార్థులతో మాట్లాడి, జాతీయ రహదారిపై నిరసనలకు అనుమతి తీసుకోవాలని, వాహనాల రద్దీ దృష్ట్యా భద్రతను దృష్టిలో ఉంచుకుని రోడ్డుపైకి వెళ్లవద్దని సూచించారు. సమాచారం అందుకున్న జోగిపేట సీఐ అనిల్ కుమార్ అక్కడికి చేరుకుని, అనుమతి లేకుండా రహదారిపైకి రావద్దని విద్యార్థులకు స్పష్టం చేశారు. అనంతరం పుల్కల్ ఎస్సై విశ్వనాథన్ కళాశాలకు వచ్చి విద్యార్థులతో మాట్లాడారు. ప్రజలకు, వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కళాశాల ఆవరణలోనే శాంతియుతంగా నిరసన తెలుపుకోవాలని సూచించారు.

# రాజీవ్‌గాంధీ ఆశయాలతో దేశాభివృద్ధి

**- కడప గోపాల్‌రెడ్డి**

**- మోతీనగర్‌లో మాజీ ప్రధాని జయంతి సందర్భంగా కార్మికులకు అరటిపండ్ల పంపిణీ**

**- సాంకేతిక, ఆటోమొబైల్, జాతీయ రహదారుల రంగాల్లో రాజీవ్‌గాంధీ సంస్కరణలు చిరస్మరణీయం**



బాచుపల్లి, ఆగస్టు 20 (విజన్ ఆంధ్ర): భారత మాజీ ప్రధాని, దివంగత రాజీవ్‌గాంధీ 82వ జయంతిని పురస్కరించుకుని మోతీనగర్ ఎక్స్ రోడ్డు చౌరస్తాలో కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో కార్మికులకు అరటిపండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి మోతీనగర్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కడప గోపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. దేశాన్ని ఆధునిక సాంకేతికత వైపు నడిపించడంలో రాజీవ్‌గాంధీ కీలక పాత్ర పోషించారని కొనియాడారు. సాంకేతిక రంగంతో పాటు ఆటోమొబైల్ రంగం, జాతీయ రహదారుల అభివృద్ధికి ఆయన హయాంలో అనేక సంస్కరణలు తీసుకువచ్చారని పేర్కొన్నారు. యువతకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని చేరువ చేయడంతో పాటు దేశ ప్రగతికి పునాదులు వేసిన నాయకుడిగా రాజీవ్‌గాంధీ ఎప్పటికీ గుర్తుండిపోతారని అన్నారు. అనంతరం మోతీనగర్ చౌరస్తాలో విధులు నిర్వహిస్తున్న కార్మికులకు గోపాల్‌రెడ్డి అరటిపండ్లు పంపిణీ చేశారు. కార్మికుల సంక్షేమం పట్ల కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రత్యేక శ్రద్ధ చూపుతుందని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు. కార్యక్రమంలో మోతీనగర్ డివిజన్ అధ్యక్షుడు గోపాల్ చౌదరి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అన్నెం కోటిరెడ్డి, నీరజ్ కుమార్, మురళి, ఐలయ్య యాదవ్, బీర్‌గౌడ్ తదితరులతో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దోమల నివారణే డెంగ్యూ నివారణకు మార్గం

## అంబేద్కర్‌నగర్‌లో ప్రపంచ దోమల దినోత్సవ అవగాహన కార్యక్రమం

**పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించిన ఎంటమాలజీ బృందం**




కుత్బుల్లాపూర్, ఆగస్టు 20 (విజన్ ఆంధ్ర): ప్రపంచ దోమల దినోత్సవాన్ని పురస్కరించుకుని కుత్బుల్లాపూర్ జోన్, జీడిమెట్ల సర్కిల్ పరిధిలోని గణేష్‌నగర్ డివిజన్ 284, అంబేద్కర్‌నగర్‌లో గురువారం దోమల నివారణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంటమాలజీ విభాగం అధికారులు, సిబ్బంది, కాలనీ ఆర్‌డబ్ల్యూఏ సభ్యులు పాల్గొని స్థానికులకు దోమల వల్ల వ్యాపించే వ్యాధులపై అవగాహన కల్పించారు. దోమల ఉత్పత్తికి ప్రధాన కారణమైన నిల్వ నీటిని ఎప్పటికప్పుడు తొలగించాలని, ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు. ముఖ్యంగా డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల నివారణకు ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఈ విజయ్‌కుమార్, ఏఈ అరుణ్‌కుమార్, ఎంటమాలజీ సూపర్‌వైజర్ కె. యాదగిరితో పాటు ఎంటమాలజీ బృందం, కాలనీ ఆర్‌డబ్ల్యూఏ సభ్యులు పాల్గొన్నారు. దోమల నియంత్రణ చర్యల్లో అధికారులు, ప్రజలు సమన్వయంతో పనిచేసినప్పుడే మెరుగైన ఫలితాలు సాధ్యమవుతాయని వారు పేర్కొన్నారు. 'ప్రతి ఆదివారం 10 నిమిషాలు' కేటాయించి ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలను పరిశీలించి తొలగించడం ద్వారా దోమల వ్యాప్తిని గణనీయంగా అరికట్టవచ్చని అధికారులు సూచించారు. ప్రజలు పరిసరాల పరిశుభ్రతను తమ బాధ్యతగా భావించి దోమల నివారణకు సహకరించాలని కోరారు.



# ఘనంగా రాజీవ్ గాంధీ 82వ జయంతి వేడుకలు

భూపాలపల్లి జిల్లా ఆగస్టు 20 (విజన్ ఆంధ్ర ) జిల్లా కేంద్రంలో దివంగత మాజీ ప్రధానమంత్రి, భారతరత్న రాజీవ్ గాంధీ 82వ జయంతి వేడుకలను జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి జయంతి వేడుకలను నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు హాజరై రాజీవ్ గాంధీ విగ్రహానికి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రాజీవ్ గాంధీ దేశాన్ని ఆధునికత వైపు నడిపించిన దూరదృష్టి కలిగిన నాయకుడని కొనియాడారు. కంప్యూటర్, టెలికమ్యూనికేషన్, సాంకేతిక రంగాల అభివృద్ధికి ఆయన చేసిన కృషి భారతదేశ ప్రగతికి బలమైన పునాదులు వేసిందని పేర్కొన్నారు. ముఖ్యంగా యువతకు 18 సంవత్సరాలకే ఓటు హక్కు కల్పించడం ద్వారా దేశ ప్రజాస్వామ్యంలో యువత భాగస్వామ్యాన్ని పెంచిన ఘనత రాజీవ్ గాంధీకి దక్కుతుందని తెలిపారు. రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకొని 18 సంవత్సరాలు నిండిన యువతకు ఓటు హక్కు కల్పించే ప్రక్రియలో భాగంగా సంబంధిత ఫారాలను అందించి, వాటిని నింపే కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. అర్హత కలిగిన యువత తమ ఓటు హక్కును నమోదు చేసుకొని ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని నాయకులు సూచించారు. రాజీవ్ గాంధీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని దేశ అభివృద్ధి, యువత సంక్షేమం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు దాట్ల శ్రీను, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకీ యాదవ్, వైస్ ప్రెసిడెంట్ భువన సుందర్, సీనియర్ నాయకులు దేవన్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కదారి మాలతి, ప్రధాన కార్యదర్శి లక్ష్మి కోమల, కౌన్సిలర్ శారద, NSUI జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్, జిల్లా కార్యదర్శి ప్రేమ్ కుమార్, కిషోర్, అఖిల్, సాయి, శ్రీకాంత్, తిలక్, రాజు, నాగరాజు, విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# నల్ల రిబ్బన్లతో ఉపాధ్యాయుల నిరసన

బాసర, ఆగస్టు 20:విజన్ ఆంధ్ర : నల్లగొండ జిల్లా కొండ మల్లేపల్లి నాగార్జున గ్రామర్ కాన్సెప్ట్ స్కూల్ ప్రిన్సిపల్ రూపా రెడ్డి హత్యను ఖండిస్తూ బాసర మండల కేంద్రంలోని నాగభూషణ పాఠశాలలో ప్రిన్సిపల్ బాబురావుతో పాటు ఉపాధ్యాయులు నల్ల రిబ్బన్లు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మౌనం పాటించి, రూపా రెడ్డి మృతికి సంతాపం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులపై, విద్యా రంగానికి చెందిన వారిపై దాడులు జరగడం ఆందోళనకరమని వారు పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు భద్రత కల్పించాలని కోరారు. రూపా రెడ్డి కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



# పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థను పరిరక్షించాలి

పెబ్బేరు ఆగస్టు 20( విజన్ ఆంధ్ర ) : తెలంగాణలో 70 ఏళ్లకు పైగా చరిత్ర కలిగిన పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థను పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ ) పెబ్బేరు శాఖ ఆధ్వర్యంలో నేతాజీ చౌరస్తా లో ధర్నా చేయడం జరిగింది.

ఈ సందర్భంగా ఏబీవీపీ పాలమూరు విభాగ్ కన్వీనర్ అర్జున్ సాతర్ల మాట్లాడుతూ, పాలిటెక్నిక్ కళాశాలలను 'శక్తి స్కీమ్' (శిబఅర్త ×అ-ఎఖు గాఎఅశ్రీశ్రీం ఖఅఅజవతీంత్ఎ) పరిధిలోకి తీసుకురావాలనే నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే పునఃపరిశీలించాలని, దీనికి సంబంధించిన జీవో నెం. 97ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

పాలిటెక్నిక్ విద్య కేవలం స్కిల్ ట్రైనింగ్ వ్యవస్థ కాదని, పరిశ్రమలకు అవసరమైన సాంకేతిక నిపుణులను తయారు చేసే ప్రత్యేక సాంకేతిక విద్యా వ్యవస్థ అని అన్నారు. పేద, మధ్యతరగతి విద్యార్థులకు తక్కువ ఖర్చుతో సాంకేతిక విద్యను అందించడంలో పాలిటెక్నిక్ కళాశాలలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు.

పాలిటెక్నిక్‌లను విలీనం చేయడం లేదా నిర్వీర్యం చేయడం కాకుండా ఆధునిక ల్యాబ్‌లు, పరికరాలు, మౌలిక వసతులు, బోధనా సిబ్బంది, పరిశ్రమల ఆధారిత శిక్షణ కోసం ప్రభుత్వం అదనపు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. డిప్లొమా విద్యార్థులకు ఉన్నత విద్యలో కొనసాగేందుకు లభించే లాటరల్ ఎంట్రీ అవకాశాలను మరింత బలోపేతం చేయాలని కోరారు.

విద్యా వ్యవస్థలో ఇలాంటి కీలక మార్పులు తీసుకురావడానికి ముందు విద్యార్థులు, అధ్యాపకులు, ఉద్యోగ సంఘాలు, సాంకేతిక విద్యా నిపుణులతో ప్రభుత్వం విస్తృతంగా చర్చించాలని అర్జున్ సాతర్ల అన్నారు.

పాలిటెక్నిక్ విద్య పేద విద్యార్థుల ఇంజనీరింగ్ కలలకు బలమైన పునాది. ఈ వ్యవస్థను బలహీనపరిస్తే వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావం పడుతుంది. జీవో నెం. 97ను వెంటనే రద్దు చేసి, పాలిటెక్నిక్ విద్యను సాంకేతిక విద్యాశాఖ పరిధిలోనే కొనసాగించాలి" అని ఆయన డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కన్వీనర్ దేవర్ల కార్తీక్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివకుమార్,నగర కార్యదర్శి శివ,అరవింద్, సాయి,మహేష్,వినీల్ తో పాటు పెద్ద సంఖ్యలో పాలిటెక్నిక్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల పెడింగ్ సమస్యలపై ఐక్యంగా పోరాడుదాం

పెబ్బేరు ఆగస్టు 20( విజన్ ఆంధ్ర): ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న సమస్యలు సాధించుకునేందుకు ఐక్యంగా పోరాడాల్సిన సమయం ఆసన్న మయ్యిందని టీజీజాక్ నాయకులు శ్రీ డి కృష్ణయ్య చెప్పారు. ఈ సందర్భంగా గురువారం పెబ్బేరు హైస్కూల్లో జరుగుతున్న కాంప్లెక్స్ సమావేశంలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జ్ లు ధరించి నిరసన తెలియజేశారు.

పోరాటాల ద్వారానే మనకు న్యాయం జరుగుతుందని వారు చెప్పారు. ఎస్ టీ యు టీ ఎస్ జిల్లా అధ్యక్షులు కే నరసింహ నాయుడు గారు మాట్లాడుతూ అన్ని సంఘాలు ఏకతాటిపైకి వచ్చాయని సమైక్యంగా పోరాడాలని చెప్పారు.

ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

2వ పి ఆర్ సి ని వెంటనే అమలు చేయాలని

డిఎలను విడుదల చేయాలని

సీపీస్ రద్దు చేసి ఓల్డ్ పెన్షన్ పునరుద్ధరించాలని,

జీవో 25ని సవరించాలని-తరగతి గదికి ఒక ఉపాధ్యాయుడిని ఇవ్వాలని



న్యూ ఇ హెచ్ ఎస్ ను సక్రమంగా అమలుచేయాలని

ఆగస్టు 27 న జిల్లా కేంద్రంలో జరిగే ధర్నాను ఎక్కువ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని

సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహదినం సందర్భంగా నిరసన తెలియజేయాలని సెప్టెంబర్ 10న ఛలో హైద్రాబాద్ మహాధర్నా కు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని పిలుపునివ్వడం జరిగింది.

# సైబర్ నేరాగాలతో తస్మాత్ జాగ్రత్తగా ఉండాలి, హెడ్ కానిస్టేబుల్,పవార్,రామారావ్

లింగాపూర్ ఆగస్టు 20(విజన్ ఆంధ్ర )ఆన్లైన్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని లింగాపూర్ హెడ్ కానిస్టేబుల్,పవార్ రామారావ్ సూచించారు. గురువారం సాయంత్రం మండల కేంద్రంలోని పిట్టా గూడ చౌరస్తా వద్ద యువకులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. సెల్ ఫోన్ కు వచ్చే ఓటిపిలను ఎవరికి చెప్పకూడదని తక్కువ వడ్డీకి లోను ఇస్తామంటూ వచ్చే అనుమాన స్పందన ఫోన్స్ ఎత్తవద్దన్నారు. గుర్తుతెలియని లింకులు ఫైల్స్ ఓపెన్ చేయవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీసులు పాల్గొన్నారు.

# రజకులను అవమానించే వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం

**- గౌనికాడి రాములు యాదవ్**

**- బీసీ కులాల ఐక్య వేదిక కన్వీనర్**

కొత్తకోట ఆగస్టు 20 (విజన్ ఆంధ్ర) : కొత్తకోట: రజక సామాజిక వర్గాన్ని అవమానించేలా వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని బీసీ కులాల ఐక్య వేదిక కన్వీనర్ గౌనికాడి రాములు యాదవ్ అన్నారు. లతా రెడ్డి సింగిరెడ్డి వెంటనే రజక సమాజానికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

సమాజంలో ప్రతి కులానికి, ప్రతి వృత్తికి, ప్రతి వ్యక్తికి సమాన గౌరవం ఉండాలని, తరతరాలుగా ప్రజలకు సేవలందిస్తున్న రజకుల వృత్తిని కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేయడం ఎంతమాత్రం సమర్థనీయం కాదని అన్నారు.

రజకులు గ్రామీణ, పట్టణ సమాజాల్లో ప్రజల నిత్యజీవితంతో ముడిపడి ఉన్న సేవా రంగంలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ఒక సామాజిక వర్గాన్ని అవమానించే విధంగా వ్యాఖ్యలు చేయడం వల్ల రజక సమాజం మనోభావాలు దెబ్బతింటాయని అన్నారు.

రాజకీయాలు వేరు సామాజిక గౌరవం వేరు. రాజకీయ విభేదాల పేరుతో ఏ సామాజిక వర్గాన్నీ కించపరిచే హక్కు ఎవరికీ లేదు. ప్రతి కులం, ప్రతి వృత్తి గౌరవించబడాలి అని గౌనికాడి రాములు యాదవ్ స్పష్టం చేశారు.

ఈ ఘటనపై సంబంధిత ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీలు స్పందించి రజక సమాజానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. భవిష్యత్తులో ఇలాంటి వ్యాఖ్యలు పునరావృతం కాకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.

ఈ విషయంపై కొత్తకోట పోలీస్ స్టేషన్‌లో అధికారికంగా ఫిర్యాదు చేయడం జరిగిందని గౌనికాడి రాములు యాదవ్ తెలిపారు. పోలీసులు ఫిర్యాదును పరిశీలించి, ఘటనపై సమగ్ర విచారణ జరిపి, వాస్తవాలు నిర్ధారించి చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. రజక సమాజానికి బహిరంగంగా క్షమాపణ చెప్పే వరకు ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన కార్యక్రమాలను కొనసాగిస్తామని, అవసరమైతే చట్టపరమైన మార్గాలను కూడా ఆశ్రయిస్తామని గౌనికాడి రాములు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమం లో రజక సంఘం అధ్యక్షులు బాలస్వామి నిక్సన్ సీపీఎం మండలం ప్రధాన కార్యదర్శి సత్యం యాదవ్ మాజీ ఎంపిటిసి కొత్త గంగాధర్ ముదిరాజ్ సుతారి విజయ్ కుమార్ శివ శంకర్ భాస్కర్ నాయి లక్ష్మయ్య బి వెంకటేష్ పి నాగరాజు ఆర్ వెంకటేష్ ఆర్ మన్యం ఆర్ కురుమయ్య ఆర్ కృష్ణ ఆర్ అంజి ఆర్ హనుమంతు బి భవాని బి రవి మరియు రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీకి ఘన నివాళులు

**సాంకేతిక, సమాచార విప్లవానికి నాంది పలికిన దూరదృష్టి గల నాయకుడు**

**సద్భావనా దివస్ సందర్భంగా ఇరుగు రాధాకృష్ణ నివాళి**

జగద్గిరిగుట్ట ఆగస్టు 20 (విజన్ ఆంధ్ర): భారతదేశంలో సాంకేతిక, సమాచార రంగాల్లో విప్లవాత్మక మార్పులకు నాంది పలికిన దూరదృష్టి గల మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా గణేష్ నగర్ డివిజన్ అధ్యక్షులు ఇరుగు రాధాకృష్ణ ఆయనకు ఘన నివాళులు అర్పించారు. రాజీవ్ గాంధీ జయంతిని 'సద్భావనా దివస్'గా నిర్వహిస్తూ, దేశాభివృద్ధికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. యువతను ఆధునిక సాంకేతికత వైపు నడిపించడంతో పాటు దేశంలో సమాచార సాంకేతిక రంగం అభివృద్ధికి రాజీవ్ గాంధీ చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇరుగు రాధాకృష్ణ మాట్లాడుతూ, రాజీవ్ గాంధీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని దేశంలో ఐక్యత, సద్భావన, అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# ఒకరి రక్తదానం.. మరొకరికి ప్రాణదానం

**- రక్తదానంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలి: జూలూరు రమేష్ బాబు**

**-రక్తదాన శిబిరంలో 55 మంది రక్తదానం**

కల్వకుర్తి (విజన్ ఆంధ్ర), ఆగస్టు 20 : ఒకరి రక్తదానం మరొకరికి ప్రాణదానం అవుతుందని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సెక్రటరీ సర్వీసెస్ జూలూరు రమేష్ బాబు అన్నారు. గురువారం వాసవి క్లబ్ కల్వకుర్తి, వనిత క్లబ్ కల్వకుర్తి ఆధ్వర్యంలో పట్టణంలోని వాసవి భవన్‌లో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జూలూరు రమేష్ బాబు మాట్లాడుతూ ప్రమాదాలు, అనారోగ్య పరిస్థితుల్లో అత్యవసరంగా రక్తం అవసరమైనప్పుడు ఎంతోమంది రక్తం కోసం ఎదురుచూస్తుంటారని అన్నారు. సమయానికి రక్తం అందకపోతే ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. రక్తదానం చేయడం ఎంతో గొప్ప సేవ అని, ప్రతి ఒక్కరూ రక్తదానంపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సమాజంలో ప్రతిరోజూ అనేక అనుకోని సంఘటనలు జరుగుతుంటాయని, ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి సకాలంలో రక్తాన్ని అందించడం ద్వారా వారి ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. రక్తదానం ద్వారా ఆపదలో ఉన్న వారికి పునర్జీవం అందించినట్లవు తుందని పేర్కొన్నారు. వాసవి క్లబ్ జిల్లా గవర్నర్ కల్మిచర్ల రమేష్ మాట్లాడుతూ జూలూరు రమేష్ బాబు జన్మదినం సందర్భంగా ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహించినట్లు తెలిపారు. శిబిరంలో మొత్తం 55 మంది రక్తదానం చేశారని, రక్తదాతలందరికీ ధ్రువపత్రాలు అందజేస్తామని చెప్పారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ ఐఈసీ అధికారి కల్వ హరికృష్ణ, జోన్ చైర్మన్ బాదం రాఘవేందర్, ఆర్యవైశ్య మహాసభ జిల్లా మాజీ అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ, జిల్లా అధికారులు గుగ్గిల శంకర్, జూలూరు సత్యం, చిగుళ్లపల్లి శ్రీధర్, పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు వాసా శేఖర్, వాసవి క్లబ్ అధ్యక్షుడు బాదం హరీష్, బాదం సాయి లక్ష్మి, కార్యదర్శి గోవింద్ సంతోష్, గోవిందు మౌనిక, మాచిపెద్ది రవికుమార్, మాచిపెద్ది కల్పనతో పాటు వాసవి క్లబ్, వనిత క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మీ రాశి పల్లి పాఠశాలలో విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ పంపిణీ చేయడం జరిగింది

కొత్తకోట ఆగస్టు 20 (విజన్ ఆంధ్ర) : కొత్తకోట: కొత్తకోట మండలం మిరా సి పల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మిద్దె సత్యనారాయణ గారిచే విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ నాణ్యమైన విద్యాబోధనతో విద్యార్థులు ఉన్నత చదువుల్లో రాణించి పై స్థాయికి ఎదగాలని ఎవరిపై ఆధారపడకుండా మంచి స్థాయికి చేరుకొని చదువుకున్న పాఠశాలకు బోధించిన గురువులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బీంపల్లి బాలరాజు మరియు సహ ఉపాధ్యాయుడు ఎస్. రామన్ గౌడ్ పాల్గొనడం జరిగింది.

# క్రీడలు విద్యార్థులకు శారీరక మానసిక ఉల్లాసానిస్తాయి!

**- పెంట్లవెల్లిలో ఎస్‌జిఎఫ్ఐ మండల టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఎంఈఓ జీవన్ కుమార్**



పెంట్లవెల్లి/కొల్లాపూర్, ఆగస్టు 20 (విజన్ ఆంధ్ర) : నాగర్ కర్నూల్ జిల్లా పెంట్లవెల్లి పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం ఎస్‌జిఎఫ్ఐ అండర్14, అండర్17 మండలస్థాయి క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో పెంట్లవెల్లి పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలతో పాటు జటప్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. పోటీల ప్రారంభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మండల ఎంఈఓ జీవన్ కుమార్‌ను పాఠశాలల ఉపాధ్యాయ బృందం పీటీలు శాలువాతో సత్కరించి ఆహ్వానించారు. అనంతరం ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాల ప్రధానోపాధ్యాయులను కూడా శాలువాతో సత్కరించారు. ఆ తర్వాత విద్యార్థుల సమక్షంలో దీపప్రజ్వలన చేసి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ జీవన్ కుమార్ మాట్లాడుతూ, క్రీడలు విద్యార్థుల శారీరక, మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయని తెలిపారు. పాఠశాల విద్యతో పాటు క్రీడల్లో కూడా విద్యార్థులు చురుకుగా పాల్గొని మంచి గుర్తింపు తెచ్చుకోవాలని సూచించారు. గొడవలకు తావివ్వకుండా, ఐక్యతగా, క్రమశిక్షణతో పోటీల్లో పాల్గొని మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. క్రీడల ఏర్పాట్లను అద్భుతంగా నిర్వహించిన పీఈటీలు, ఉపాధ్యాయ బృందాన్ని ఆయన అభినందించారు. అనంతరం మండల పరిధిలో ఉండే మాధవస్వామి నగర్ యుపిఎస్ పాఠశాలను ఎంఈఓ ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెంట్లవెల్లి నోడల్ ఆఫీసర్ కురుమయ్య, పెంచవల్లి బాలికల ఉన్నత పాఠశాల హెచ్‌ఎం మంజులవాణి ,జటప్రోలు ఉపాధ్యాయుడు శ్రీనివాస్, మేరీ మాత వశిష్ఠ స్కూల్స్ ప్రిన్సిపల్స్, వ్యాయామ ఉపాధ్యాయులు సత్యనారాయణ, మండల ఎస్‌జిఎఫ్ క్రీడల కార్యదర్శి తూర్పు కుమారస్వామి, పంచాయతీ కార్యదర్శి భాస్కర్ గౌడ్ ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అల్లంపూర్ నియోజకవర్గం లో ఎస్ ఆర్ ఐ ఫేజ్ -2 బి ఎల్ ఏ ఓ సూపర్ వైజర్ ట్రైనింగ్

**- ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్**

వడ్డేపల్లి: విజన్ ఆంధ్ర పత్రిక ఆగస్టు 20 : జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండలం శాంతినగర్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎస్ఆర్ఐ ఫేస్ 2 సూపర్వైజర్ వి ఎల్ ఓ ల ట్రైనింగ్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఎస్ఆర్ఐ పై పెట్టిన ప్రత్యేక శ్రద్ధ కి అనుకూలంగా గత నెల రోజులుగా ప్రతి బూత్ లో బిఎల్ఏ లు కీలకంగా పని చేస్తున్నందుకు గాను వారిని అభినందిస్తూ అదే క్రమంలో ఎస్ ఆర్ ఐ మొదటి విడత అనంతరం జరిగే చేయాల్సిన కార్యక్రమాలు రెండవ ఫేజ్ లో నింపాల్సిన ఫారం లు, పాటించాల్సిన నిబంధనలు గురించి అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకు వెళ్లడం లబ్ధిదారులను కాంగ్రెస్ పార్టీ తో అనుసంధానం అయి ఉండేలా చూడటం, పేదవారికి అర్హులకు సంక్షేమ పథకాలను అందేలా చూడాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి అనుకూలమైన ఓటర్లను గుర్తించి వారి ఓటును కాపాడాల్సిన బాధ్యత బి ఎల్ఏ ల పైన ఉందంటూ తెలియజేశారు. ఈ కార్యక్రమానికి అలంపూర్ నియోజక వర్గ ఇంచార్జి గా జాతీయ కిసాన్ సెల్ కో ఆర్డినేటర్ శ్రీకాంత్ దులిపూడి, నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఇంచార్జి సిద్దేశ్వర్ అలంపూర్ నియోజక వర్గంలోని అందరూ బూత్ లెవెల్ ఏజెంట్లు,ఇంచార్జి లు మండల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తుకు స్పందించిన యువజన, క్రీడల అధికారి

**-క్రీడా సంఘాల ,వాకర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు శంకర్ ప్రభాకర్.**

గద్వాల ఆగస్టు 20( విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని నదిఒొడ్డున ఉన్న ఇండోర్ స్టేడియం ప్రక్కన ఉన్న ఫంక్షన్ హాల్ నుండి వెదజల్లుతున్న కాలుష్యాన్ని నివారించి తగు చర్యలు సంబంధిత ఫంక్షన్ హాల్ యజమానిపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు జిల్లా యువజన క్రీడల అధికారి రామాలింగేశ్వర గౌడ్ తమకు లిఖితపూర్వకంగా తెలిపినట్లు క్రీడా సంఘాల, వాకర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు శంకర ప్రభాకర్ తెలిపారు.

ప్రజావాణిలో సమర్పించిన వినతిపత్రంలో గద్వాల ఇండోర్ స్టేడియంలో తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్ల సౌకర్యం కల్పించడంతో పాటు, స్టేడియం ప్రక్కన ఉన్న ఫంక్షన్ హాల్ నుండి వెలువడుతున్న పొగ వల్ల క్రీడాకారులు మరియు వాకర్స్ కు కలుగుతున్న అసౌకర్యం అలాగే ఇండోర్ స్టేడియంలో ఉన్న గదులను అద్దెకు ఇవ్వటకు సంబంధించిన అంశాలపై చేసిన ఫిర్యాదును పరిశీలించడం జరిగిందనీ,ఇండోర్ స్టేడియంలో మరుగుదొడ్ల నిర్మాణ,మరమ్మత్తు పనులు త్వరలో ప్రారంభించి, వీలైనంత త్వరగా పూర్తి చేయడం జరుగుతుందనీ అదేవిధంగా క్రీడాకారులు, వాకర్స్ సౌకర్యార్థం తాగునీటి సౌకర్యం కూడా కల్పించడం జరుగుతుందనీ, ఇండోర్ స్టేడియంలో ఉన్న 6 గదులను అద్దెకు ఇవ్వటకు సంబంధించిన మీ వినతిని కూడా పరిశీలనలో ఉంచడమైనదనీ, సంబంధిత నిబంధనలు, ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు విషయాన్ని పరిశీలించి, తగిన నిర్ణయం తీసుకోవడం జరుగుతుందనీ జిల్లా యువజన క్రీడల అధికారి రామలింగేశ్వర్ గౌడ్ తెలిపినట్లు శంకర్ ప్రభాకర్ తెలిపారు.

# ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

కొత్తకోట ఆగస్టు 20 (విజన్ ఆంధ్ర) : కొత్తకోట: భారతరత్న మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 82వ జయంతి వేడుకలను స్థానిక కాంగ్రెస్ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. గురువారం కొత్తకోట పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ నాయకులు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ పి అరుణ శ్రీనివాసులు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ భారతదేశానికి ఎనలేని సేవలు చేశారని ఐటి రంగాన్ని తీసుకువచ్చిన ఘనత ఆయనకే దక్కిందని దేశంలో కంప్యూటర్ టెలికాం నవోదయ విశ్వవిద్యాల ఏర్పాటు ఓటు హక్కు వయసును 21 నుంచి 18 ఏళ్లకు తగ్గించడం జరిగిందని ఆయన చేసిన సేవలను వారు గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ పి ప్రశాంత్, మున్సిపల్ వైస్ పర్సన్ పి పల్లవి కృష్ణారెడ్డి, మాజీ జెడ్పిటిసి డాక్టర్ పి జె బాబు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బీచుపల్లి యాదవ్,,పట్టణ అధ్యక్షులు దేశి పెంటన్న యాదవ్, కౌన్సిలర్లు ఎన్ జె బోయెజ్, సంజీవుడు ,భీమా చంద్రకాంత్,మురళి, నబి, తదితరులు పాల్గొన్నారు.

# చిరంజీవి ఫ్యాన్స్ రాజోలి మండల కేంద్రంలో రక్తదాన శిబిరం

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాజోలి ఎస్సై కిరణ్ కుమార్

విజన్ ఆంధ్ర పత్రిక ఆగస్టు 20 : జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండల కేంద్రంలో చిరంజీవి గారి ఆగస్టు 22వ తారీకు జన్మదిన సందర్భంగా రెండు రోజులు ముందుగానే వేడుకలు మొదలుపెట్టిన అలంపూర్ తాలూకా అసోసియన్ చిరంజీవి అభిమానులు.

అఖిలభారత చిరంజీవి యువత వ్యవస్థాపక అధ్యక్షులు రవణం స్వామి నాయుడు గారి ఆదేశాల ప్రకారం అలంపూర్ తాలూకా చిరంజీవి అభిమాన అసోసియేషన్ అధ్యక్షుడు రాజోలి శివరామయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరం రాజోలి చిన్న బజార్ పీర్ల పెద్ద మసీదులో కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.

రక్త దాతలుగా ముందుకు వచ్చిన గ్రామ ప్రజలు చిరంజీవి అభిమానులు యువకులు మహిళలు అందరూ కలిసి దాదాపు 42 యూనిట్ల రక్తాన్ని జోగులాంబ గద్వాల్ ప్రభుత్వ వైద్యశాల సమస్త వారికి సేకరించి ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మెగా చిరంజీవి అభిమాని శాంతినగర్ అమెరికా ఎన్ ఆర్ ఐ నివాసి అయినా రేపల్లె విజయ్ తల్లిదండ్రులతో రిబ్బన్ కటింగ్ చేపించి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించడం జరిగింది.

కార్యక్రమంలో పాల్గొన్న రాజోలి మండల ఎస్సై కిరణ్ కుమార్ , జోగులాంబ గద్వాల జిల్లా జడ్పీ కో ఆప్షన్ మాజీ సభ్యులు రాజోలి నిషాక్ మాట్లాడుతూ అన్ని దానాల్లో కన్నా రక్తదానం మిన్న అంటూ గ్రామ ప్రజలకు మంచి సూచన లిస్టు ఇలాంటి కార్యక్రమంలో యువత ముందుకు రావాలి రక్తదానం చేయడం వలన మన ఆరోగ్యం మంచి ఉంటుంది అలాగే ప్రమాదంలో ఉన్న వారి ప్రాణాలు కూడా కాపాడినట్టు అవుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు అలాగే గ్రామంలో ఉండే చిరంజీవి అభిమానులు ఇలాంటి సేవా కార్యక్రమం చేయడం వల్ల ప్రజలకు మంచి అవగాహన వస్తుంది ఏదైనా ప్రమాదంలో ఉన్నవారికి రక్తదానం చేయడానికి ముందుకు రావడంలో సహాయ సహకారం అందించినట్టు అవుతుందని ఇలాంటి కార్యక్రమాలకు మా వంతు సహాయ సహకారం కూడా అందిస్తామని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రభుత్వ వైద్య శాల బృందం , సిబ్బంది, కర్నూల్ మెగా ఫ్యాన్స్,అలంపూర్ తాలూకా జనసేన ప్రజా ప్రతినిధులు,రాజోలి చిరంజీవి అభిమానులు,గ్రామ ప్రజలు యువకులు, కొత్త రాజోలి అఖిలపక్ష కమిటీ సభ్యులు,పోలీస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# ఘనంగా భారతరత్న రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

గద్వాల్ ఆగస్టు 20 (విజన్ ఆంధ్ర బ్యూరో) దివంగత శ్రీ రాజీవ్ గాంధీ 82 వ, జయంతి సందర్భంగా డిసిసి అధ్యక్షులు శ్రీ రాజీవ్ రెడ్డి, జోగులాంబ గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డిసిసి అధ్యక్షులు రాజీవ్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు గురువారం భారతరత్న మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం డిసిసి అధ్యక్షులు రాజీవ్ రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్, తెలంగాణ స్టేట్ కార్పొరేషన్ చైర్మన్ సరిత తిరుపతయ్య తో కలిసి రాజీవ్ గాంధీ విగ్రహానికి గజమాలతో నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా రాజీవ్ రెడ్డి గారు మాట్లాడుతూ, ధివంగత రాజీవ్ గాంధీ దేశంలో అతి చిన్న వయసులో ప్రధాని కావడం విశేషం అని అదేవిధంగా దేశంలో టెలికాం రంగంలో, పంచాయతీరాజ్ వ్యవస్థలో, విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారు.దేశ పౌరులకు 18 సంవత్సరాలకు ఓటు హక్కు కల్పించిన మహనీయుడు కీర్తిశేషులు రాజీవ్ గాంధీ అని, ఆయన చూపించిన బాటలో అందరం నడవాలని ఈ సందర్భంగా సందేశం ఇచ్చారు ఈ కార్యక్రమంలో నాగర్కర్నూల్ పార్లమెంట్ ఇంచార్జి సిద్దేశ్వర్ గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులు, డిసిసి వైస్ ప్రెసిడెంట్లు, జనరల్ సెక్రటరీలు, సెక్రెటరీ లు, వివిధ హోదాలలో ఉన్న కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి క్రీడల్లో ప్రతిభ చాటిన శిశు మందిర్ విద్యార్థులు

ముధోల్:20ఆగస్టు:విజన్ ఆంధ్ర. రాష్ట్రస్థాయి క్రీడల్లో శ్రీ సరస్వతి శిశుమందిర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచి క్షేత్రస్థాయికి ఎంపికైనట్లు ప్రధాన చార్యులు సారథి రాజు గురువారం తెలిపారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ మహబూ బ్ నగర్ లో ఈనెల 16,17, 18న జరి గిన రాష్ట్రస్థాయి పోటీల్లో సంగొల్ల సహస్ర లాంగ్ జంప్ తృతీయ, ఖోఖో, వాలీ బాల్ బాలికల జుట్టు ద్వితీయ,రుమ్మోల్ల యోగిత 100, 400 మీ.ల పరుగు పందెం లో ద్వితీయ,జాదవ్ పూజ - లాంగ్ జంప్, 200 మీ.ల పరుగు పందెం లో ద్వితీయ,ముత్యాలొల్ల నీరజ్ - రిలే పరుగు పందెంలో ద్వితీయ, బొడ్డొల్ల సాత్విక - 800, 1500 మీ. ల పరుగు పందెంలో ద్వితీయ, కోరి సాత్విక- 3000 మీ.ల పరుగు పందెంలో ద్వితీయ,భోస్కే సాధన- 600 మీ.ల పరుగు పందెంలో ద్వితీయ,సిర్పూర్ సారిక- జావెలిన్ త్రో, రిలే లో ద్వితీయ, భూషోల్ల వీణ - 400 మీ.ల పరుగు పందెంలో ద్వితీయ స్థానంలో గెలుపొందారు. దీంతో రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబ రిచిన విద్యార్థులకు విభాగ్ కార్యద ర్శి సరుకొండ దామోదర్, విభాగ్ శైక్షణిక్ ప్రముఖ్ శ్రీ



కలిమహంతి వేణుమాధవ్, జిల్లా ఉపాధ్యక్షులు ధర్మపురి సుదర్శన్,పాఠశాల కార్య దర్శి వేదపాఠక్ నిశికాంత్, సభ్యులు కంది దత్తాత్రి గారి చేతుల మీదుగా మెడల్స్, మెమెంటోలు అందించారు. దీంతో విద్యార్థులకు మెలుకువ లు, కృషి చేసిన పీఈటి కైలాస్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో విభాగ్ ఆడిటర్ ఆకుల దిగంబర్, విజ్ఞాన మేలా ప్రముఖ్ కొండూరు నరేష్, ఆచార్యులు పాల్గొన్నారు.

# గుండడి రవికుమార్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) ఆగస్టు 21: శేర్లింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ, రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురంధర్ రెడ్డి, భాస్కర్ తో కలిసి వివేకానంద నగర్ రామకృష్ణ వీధిలోని శ్రీ పెద్దమ్మ దేవాలయం అధ్యక్షులు గుండడి రవికుమార్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ రవికుమార్ ని శాలువాతో ఘనంగా సన్మానించి, కేక్ తినిపిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రవికుమార్ మిత్రమండలి సభ్యులు కూడా జన్మదిన వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ మాట్లాడుతూ, గుండడి రవికుమార్ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని, సమాజ సేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అలాగే రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురంధర్ రెడ్డి కూడా రవికుమార్ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# మూర్ఛతో కిందపడిన వ్యక్తికి సాయం చేసిన సీఐ టంగుటూరి శ్రీనివాసులు

గద్వాల ఆగస్టు 20 (విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ఫ్లైఓవర్‌పై బైక్‌పై వెళ్తున్న ఓ వ్యక్తికి అకస్మాత్తుగా మూర్ఛ రావడంతో కిందపడిపోయాడు. అదే సమయంలో అటుగా వెళ్తున్న గద్వాల సీఐ టంగుటూరి శ్రీనివాసులు గమనించి స్థానికుల సహాయంతో అతడిని రోడ్డుపక్కకు తీసుకెళ్లి కూర్చోబెట్టారు. బాధితుడు కోలుకునే వరకు అక్కడే ఉండి, అనంతరం జాగ్రత్తగా వెళ్లాలని సూచించారు. సీఐ మానవత్వాన్ని పట్టణ ప్రజలు అభినందించారు.



# చిన్నారెడ్డి అనుచిత వ్యాఖ్యలు సరైనవి కావు

పెబ్బేరు ఆగస్టు20 (విజన్ ఆంధ్ర ) : వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి పై జిల్లెల చిన్నారెడ్డి వ్యాఖ్యలు సరైనవి కావని పెబ్బేరు మండల కాంగ్రెస్ నేతలు పేర్కొన్నారు. గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, గోపాల్ పేట మండల కేంద్రంలో ఇటీవల ఎమ్మెల్యే పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డా. చిన్నారెడ్డి అలా మాట్లాడడం సరైంది కాదని 40 ఏళ్ల మీ రాజకీయ జీవితంలో ఎంతో మందికి ఆదర్శంగా నిలిచిన మీరు ఇలాంటి చౌకబారు మాటలు మాట్లాడడం దురదృష్టకరం అని వారు ఆవేదన వ్యక్తశీ చేశారు. 2023 సంవత్సరంలో ఏఐసీసీ, ఎన్నికల కమిటీ 5 సార్లు సర్వే చేసి మరీ మెగారెడ్డి గారికి టికెట్ కేటాయించారు.. పార్టీ బలపరిచిన వ్యక్తికి అండగా నిలబడాల్సింది పోయి ఆనాటి నుండి ఈనాటి వరకు అసూయతో అక్కస్సు వెలగకుతూనే ఉన్నారు. 2023 డిసెంబర్ నుండి ఎమ్మెల్యే మెగా రెడ్డి ది ఒకటే మాట ఒకటే బాణం కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలిచిన కార్యకర్తలు ఎప్పుడు చిరస్థాయిగా నిలిచిపోతారని రాజకీయ పదవులైన పార్టీ పదవులైన వారికే కేటాయిస్తాను అని చెప్పి అదే మాట పై నేటి వరకు నడుస్తూ వస్తున్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలలో గాని మున్సిపాలిటీ ఎన్నికలలో గాని ఎమ్మెల్యే మెగా రెడ్డి తనదైన శైలిలో కష్టపడి సర్పంచులను కౌన్సిలర్లను గెలిపించుకుంటూ వచ్చారు.

ఎమ్మెల్యే మెగా రెడ్డి గెలిచిన నాటి నుండి నేటి వరకు కూడా ఎలాంటి వర్గాలు లేకుండా అందరినీ కలుపుకొని పోవాలని ఆదేశిస్తూ వస్తున్నారు కానీ మీరు మరియు మీ చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న కొందరు కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ నాయకులతో టచ్ లో ఉంటూ పార్టీపై ఎమ్మెల్యే మెగా రెడ్డి పై అసూయతో రగులుతూ వస్తున్నారని తెలిపారు .



తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినందున మీకు ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు,క్రమశిక్షణ సంఘం చైర్మన్, ప్రజావాణి చైర్మన్,ఎల్ నినో అధ్యక్షుడు లాంటి నాలుగు ప్రధాన పదవులు ఇచ్చారు.

ఇట్టి వ్యాఖ్యలపై కాంగ్రెస్ అధిష్టానం వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని పెబ్బేరు కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్.. చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ మార్కెట్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు దయాకర్ రెడ్డి మండల అధ్యక్షుడు యాపర్ల రామ్ రెడ్డి పట్టణ కౌన్సిలర్లు శివ సాయి, తాటికొండ కృష్ణ, పర్వీన్ షకిల్, జమ్ములమ్మ, నాయకులు బుర్రమోని రాములు యాదవ్, భాను ప్రకాశ్ రెడ్డి, షబ్బీర్, వినయ్, సునీల్, ఉత్తమ్, మార్కెట్ డైరెక్టర్ రామన్ గౌడ్ మాజీ సర్పంచులు సురేందర్ గౌడ్, రవీందర్ నాయుడు కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి వెంకటేష్ సాగర్, అయ్యవారిపల్లి కంటెస్టెంట్ సర్పంచ్ లక్ష్మణ్ నాయుడు బునియాదిపురం కాంటెస్ట్ సర్పంచ్ మల్లేష్ యాదవ్ నరేందర్, ఆశన్న నాయుడు రాంపురం సత్యనారాయణ రెడ్డి గుమ్మడం నిరంజన్ రెడ్డి,సుధాకర్ రాఘవేంద్ర చారి మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.